నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 29, అక్టోబర్ 2024 | 16 పేజీలు


నూతన కలెక్టర్

5లో...

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి బదిలీ
## నూతన కలెక్టర్‌గా త్రిపాఠీ

నల్గొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా బదిలీ చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన స్థానంలో తెలంగాణ టూరిజం డైరెక్టర్‌గా పనిచేస్తున్న త్రిపాఠిని నల్గొండ జిల్లా కలెక్టర్గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా బదిలీ అయిన సి.నారాయణరెడ్డికి నల్లగొండ జిల్లాతో అనుబంధం ఉంది.

## డిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే
# కొత్తరేషన్ కార్డులు


త్వరలోనే తీరనున్న సమస్యలు





ప్రభాతవార్త, నల్గొండ : కొత్త రేషన్ కార్డుకు అప్లై చేసుకోవాలనుకునేవారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కొత్త కుటుంబ సభ్యుల పేర్లు చేర్చే ప్రక్రియపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫ్యామిలి డిజిటల్ కార్డుల అంశం కొలిక్కి రాగానే ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ మొదలవుతుందని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత నూతన రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని వెల్లడించారు. డిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారా అనే ఉత్కంఠ చాలా రోజుల నుంచి కొనసాగుతూనే ఉంది. అయితే తొలుత ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇచ్చిన తర్వాత ఈ ప్రక్రియ మొదలవుతుందని పౌర సరఫరాల అధికారులంటున్నారు.

2 లో..



2 లో..

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న
# ఆర్వో ప్లాంట్‌లు

నిబంధనలను గాలికి వదిలి .. నాణ్యత ప్రమాణాలకు పాతర

అడ్డు అదుపు లేని నీళ్ళ వ్యాపారం

ప్రజల బలహీనతను సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

నాణ్యత లేని నీటితో ప్రమాదంలో ప్రజారోగ్యం

భువనగిరి, ప్రభాతవార్త : నిబంధనలను, నాణ్యత ప్రమాణాలను పాటించకుండా కొందరు మినరల్ వాటర్ పేరుతో దోపిడి చేస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని తమ అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.

## నేర నివారణలో ముందుకు సాగాలి

ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



2లో...

మోతె, 28అక్టోబర్, ప్రభాతవార్త: సమస్యాత్మక ప్రాంతాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ నేర నివారణలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, ఫిర్యాదులను కేసుల స్థితిగతులను పరిశీలించారు.

## వంట పాత్రలకు
# నిధులు మంజూరు

2లో..

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వంట పాత్రల కేటాయింపు

టెండర్లు పిలిచేందుకు అధికారుల చర్యలు

విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా భోజన పథకం అమలు

రూ. 2.60 కోట్లు మంజూరు

నిధుల విడుదలతో హర్షం వ్యక్తం చేస్తున్న ఏజెన్సీలు

ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఎన్నోచర్యలను తీసుకుంటుంది. విద్యార్థుల సంఖ్య పెంపులో భాగంగా మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేస్తుంది.



2 లో..

# వంట పాత్రలకు నిధులు మంజూరు

మొదటి పేజీ తరువాయి...

ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కార్యక్రమాలు ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ముఖ్యంగా మధ్యాహ్నం భోజన పథకాన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథక నిర్వాహనకు ఏజెన్సీలు ఉన్నాయి. మహిళా సంఘాలకు భోజన పథక నిర్వహణ బాధ్యతలను అప్పగించిన సంగతి తెలిసిందే. పలు పాఠశాలల్లో వంట గదులు లేకపోవడంతో పాఠశాలల ఆవరణలోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేస్తుండడంతో ఏజెన్సీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వము భోజనశాలల నిర్మాణానికి గాను నిధులు మంజూరు చేయడంతో పాఠశాలల్లో వంట గదులను నిర్మించారు. భోజన పథకానికి సంబంధించిన సామాగ్రిని వంటశాలలో భద్రపరచుకుంటున్నారు. వంట గదులు లేని పాఠశాలల్లో సామాగ్రిని పాఠశాలల్లోనే భద్రపరుస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వము భోజన పథక నిర్వహణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రల కొనుగోలుగాను నిధులు మంజూరు చేసింది. టెండర్లను ఆహ్వానించి ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం వంట పాత్రలు ఆయా పాఠశాలలకు కేటాయించనున్నారు. సాధ్యమైనంత తొందరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు కావలసిన కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. నల్గొండ జిల్లాకు రూ. 1,18,10,000 మంజూరు చేశారు. సూర్యాపేట జిల్లాకు రూ. 77,90,000 మంజూరు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు రూ. 64,80,000 మంజూరు చేశారు. ఎక్కువ పాఠశాలల్లో వంట పాత్రల సమస్య తీవ్రంగా ఉంది. పాత వంట పాత్రలతోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో వంట పాత్రలు లేక ఏజెన్సీల మహిళలు ఇళ్ల నుండి వంట పాత్రలు తెచ్చి భోజనాన్ని తయారు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం భోజనం ప్రారంభించినప్పుడు ఇచ్చిన వంట పాత్రలే ఇప్పటికి ఉపయోగిస్తున్నారు. సదరు వంట పాత్రలు దెబ్బతినడంతో ఏజెన్సీల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మహిళలు ప్రభుత్వానికి విన్నవించారు. అధికారులు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసేందుకు వచ్చినప్పుడు సమస్యను వివరించారు. అధికారులు కూడా ప్రభుత్వానికి ఏజెనన్సీల సమస్యను తెలియజేశారు. ఈ క్రమంలో ప్రభుత్వము కొత్త వంట పాత్రల కొనుగోలుకు నిధులు మంజూరు చేసింది. సూర్యాపేట జిల్లాలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 210 ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 289 ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 183 ఉన్నాయి. వీటితోపాటు ప్రాథమిక పాఠశాలల్లో కూడా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రాథమిక పాఠశాలలకు కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణగాను వంట పాత్రలో కొనుగోలుకు 2.60 కోట్లు ప్రభుత్వము నిధులు మంజూరు చేసింది. అన్నం వండే గిన్నెలు, స్టీలు బకెట్లు, అన్నం వడ్డించే, కూరలు వడ్డించే గంటెలు తదితర సామాగ్రిని ప్రతి పాఠశాలకు అందించనున్నారు. వంట పాత్రల సరఫరాకు అన్ని రకాల అర్హతలు ఉన్న పంపిణీ దారుల నుంచి టెండర్లు ఆహ్వానించి పాత్రల కొనఉగోలు బాధ్యతలు అప్పగిస్తారు. టెండర్ల ప్రక్రియ సాధ్యమైనంత తొందరలో పూర్తి గావించి పాఠశాలలకు వంట పాత్రలను కేటాయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వంట పాత్రల నిమిత్తం ప్రభుత్వము నిధులు మంజూరు చేయడం పట్ల ఏజెన్సీల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్వోప్లాంట్‌లు





మొదటి పేజీ తరువాయి...

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల పరిధిలో గల 421 గ్రామపంచాయతీలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే బృహత్కర లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చౌటుప్పల్ మండలంలో జూన్8 2015న మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం కోట్లాది రూపాయలు వెచ్చించి పైపులైన్‌లను గ్రామాలకు వేసి నీటి సరఫరా చేస్తున్నా యద్దేశ్చగా నిబంధనలను తుంగలో తొక్కుతూ గ్రామీణ ప్రాంతాలలో పుట్టగొడుగుల్లా ఆర్వో ఫ్లాంట్‌లు పుట్టుకొస్తూనే ఉన్నాయి. మినరల్ వాటర్ పేరుతో నీటి వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. జిల్లాలో నిబంధనలకు నీళ్ళు వదులుతూ ఆర్వో ఫ్లాంట్‌లను ఏర్పాటు చేసి అందిన కాడికి అమాయక ప్రజల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నా అటువైపు చూసే నాధుడే కరువయ్యారు. కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఆర్వోఫ్లాంట్‌లలో ఫిల్టర్ చేసిన నీటిని క్యాన్‌లలో నింపి శుద్ధి చేసిన నీరుపేరుతో కొంతమంది వ్యాపారులు కాసులు దండుకుంటున్నారు. ప్రధానంగా జిల్లా పరిధిలోని చౌటుప్పల్, భువనగిరి, మోత్కూరు, బీ.బీ.నగర్, రామన్నపేట, వలిగొండ, ఆత్మకూరు(ఎం), యాదగిరిగుట్ట, ఆలేరు, తదితర మండలాల్లో ఆర్వో ఫ్లాంట్‌ల నిర్వహకుల కొంతమంది వ్యాపారస్తులు నిబంధనలకు నీళ్ళు వదులుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ధోరణితో మినరల్ వాటర్‌ను శుద్ధి చేసే సందర్భంలో కలిపే రసాయనాలను అడ్డగోలుగా వాడుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.

**ఈ నీళ్ళు తాగితే ఒళ్ళు గుళ్ళే ...** ఫిల్టర్ వాటర్ పేరుతో తాగుతున్న నీటిలో ప్రజలకు తెలియకుండానే అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా నేరుగా బోరు నీళ్ళనే మినరల్ తీసేసి క్యాన్‌లలో నింపి అమ్ముతుండడంతో వాటి నాణ్యతలను ప్రజలు గుర్తించలేకపోతున్నారు. సాగునీటిలో టీటీఎస్ స్థాయి (లెడ్, ఫ్లోరిన్, నైట్రేట్, ఫ్లోరైడ్) వంటివి మించి ఉంటుండడంతో భవిష్యత్తులో జీర్ణకోశ, కాలేయ, ఉదర, సంబంధించి వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉందని, ఎముకలు, పళ్ళకు కూడా నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నిబంధనలకు నీళ్ళు ...** నిబంధనలను పాటించని ఆర్వో వాటర్‌ప్లాంట్‌లపై ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో యద్ధేశ్చగా యాదాద్రి జిల్లాలో అక్రమ వ్యాపారాన్ని దర్జాగా సాగిస్తున్నారు. వీటిపై నియంత్రణ చేయాల్సిన ఫుడ్ కంట్రోలర్, లీగల్ మెట్రోలజీ, రెవెన్యూ శాఖాధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఫలితంగా ఆర్వో ఫ్లాంట్‌ల నిర్వహకులు నాణ్యత ప్రమాణాలకు నీళ్ళు వదులుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న అక్రమ వ్యాపారుల నిర్వహకులపై కొరడా జులిపించే నాధుడే కరువయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఈ అనుమతులు పొంది ఉండాలి... :** నీటిని శుద్ధి చేసే ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారం 14 రకాల అనుమతులు పొందాల్సి ఉంది. ఇందులో ప్రధానంగా ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ సర్టిఫికేట్, భూగర్భ జలసంస్థ, ఐఎస్ఐ, ఐఎస్‌వో అనుమతి పత్రాలు, వైద్య ధృవ పత్రాలు కలిగిన ల్యాబ్ టెక్నిషియన్‌తో కూడిన ల్యాబ్, స్థానిక సంస్థలు, ఆర్‌డబ్ల్యూఎస్, పర్యావరణ శాఖల అనుమతులను పొందిన పిదపనే ఆర్వోప్లాంట్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ జిల్లాలో ఏళ్ల మీద లెక్కపెట్టే ఆర్వో ఫ్లాంట్‌లు మాత్రమే అనుమతులు పొంది వాటర్ ప్లాంట్‌లను నిర్వహిస్తున్నారు. మిగిలిన ఏ ఒక్క ఆర్వో ఫ్లాంట్ కూడా నిబంధనలను పాటించడం లేదు.

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో మెడల్స్ సాధించిన రామచందర్‌నాయక్

**చింతపల్లి,28అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామానికి చెందిన విస్లావత్ రామచందర్ నాయక్ 5వ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ చాంఫియన్‌షిప్ స్విమ్మింగ్ పోటీలలో రెండు మెడల్స్ సిల్వర్,క్యాంసం సాధించారు.ఆదివారం గుంటూరులో స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియావారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అమాటేర్ ఆక్వాటిక్ అసోసియేషన్‌వారి సౌజన్యంతో నిర్వహించిన పోటీలలో ఈ మెడల్స్ సాధించినట్లు రామచందర్‌నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టర్‌ఫ్లై విబాగంలో సిల్వర్,బ్యాక్ స్ట్రోక్ విభాగంలో కాంస్యంను గెలుపొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ మెడల్స్ అందించారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంతపురి తండా గ్రామ మాజీ సర్పంచ్ బంగారి జగన్ నాయక్, ఉప సర్పంచ్ పరమేష్, గ్రామ పెద్దలు దేశ్యా నాయక్, కిషన్ నాయక్, పాండు, రాజశేఖర్, మల్లేష్, నరేష్‌లతో పాటు పలువురు రామచందర్‌నాయక్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



### డిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే

# కొత్తరేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి...

రేషన్ మాత్రం భార్యభర్తలకే లస్తోంది. అలాగే వారి ఇద్దరు పిల్లలకు రావట్లేదు, మరో కుటుంబంలో మెట్టినింట రేషన్ కార్డులో కోడలి పేరు చేరలేదు. అలాగని పుట్టినింట కార్డులోనూ లేదు. పెళ్ళయి అత్తారింటికి వెళ్లాక ఆమె పేరును పుట్టింటి కార్డులోంచి తొలగించారు. సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనున్నట్లు పౌర సరఫరాల శాఖ వర్గాల సమాచారం రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్ త్వరలో కొత్తరేషన్ కార్డులు రేషన్ కార్డుల్లో అర్హులైన కొత్త కుటుంబ సభ్యుల పేర్లను చేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిసిది. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అంశం కొలిక్కి రాగానే ఈ విషయంపై కీలక నిర్ణయం ఉంటుంది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేరన్లను చేర్చే ప్రక్రియ మొదలవుతుంది. ఆ తర్వాత నూతన రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది అని ఉన్నతాధికారులు చెప్పారు. కుటుంబాలు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ ఇన్నాళ్లూ వాటిని పరిశీలించలేదు. వాటిని ఆమోదిస్తూ ప్రభుత్వం రేషన్ కార్డులు, అందులోని లబ్ధిదారుల సమాచారం అంతా అందులో చేరిపోయేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించనున్నట్లు తెలిపారు.

**క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు..** ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు ఆ కుటుంబానికి ఏ సరుకులకు, ఎంత పరిమాణానికి అర్హత ఉంది అన్న వివరాలు తెలిసిపోతాయి. ఆ మేరకు రేషన్ ఇస్తారు. తర్వాత అర్హత కలిగిన కుటుంబ సభ్యులను చేర్చే దరఖాస్తుల్ని పరిశీలించి ఆమోదిస్తే వారి సమాచారం కూడా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో చేరిపోతుందని పౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి.

# నేర నివారణలో ముందుకు సాగాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలని నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేవిదంగా చూడాలని అన్నారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర్యలు వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుని నేరాలను నియంత్రించాలని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నేరాలను నిరోధించాలన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల రికార్డులను, కోర్టు డ్యూటీ,రిసెప్షన్, బ్లూకోర్ట్,పెట్రోకార్,సిసి కెమెరాలు, సిసిటిఎన్ సిస్టం, ఎస్‌హెచ్‌ఓ విధులు, పోలీస్ పని విభాగాలను పరిశీలించారు.అంతకుముందు డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎస్‌బి సిఐ వీరరాఘవులు,సిఐ రామకృష్ణారెడ్డి,ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఐకెపి, మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహా

**బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** బీబీనగర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఐకెపి, మార్కెట్ల కు వచ్చిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం బీబీనగర్ మండల కమిటీ సమావేశం ఎరుకల భిక్షపతి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే రైతులు 70 శాతం వరి పంటలను కోసి విక్రయించుకునేందుకు కేంద్రాలకు తీసుకువచ్చారన్నారు. మార్కెట్లల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. అకాల వర్షాలు కురియడంతో కనీసం వడ్లపై కప్పేందుకు పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ధాన్యం వచ్చిన వెంటనే కాంటాలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల వరి ధాన్యంకు రూ.500 బోనస్ ఇప్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే నెల 3న బీబీనగర్‌లోని షాదీఖానాలో




నిర్వహించే సిపిఎం మండల 8వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మహాసభలకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహాలు పాల్గొంటారని, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు కందాటి దేవేందర్‌రెడ్డి, చింతల సుబ్బారెడ్డి, బాలబోయిన జంగయ్య, పి.యాదమ్మ, ఈశ్వర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కుంభంను కలిసిన జైనపల్లి కాంగ్రెస్ నాయకులు

*బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పాఈర్ట నాయకులు సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచు బెజ్జింకి నరేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దూడల మధుగౌడ్, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు సత్తయ్య, నాయకులు బెజ్జంకి అమరేందర్‌రెడ్డి, నక్కీర్తి రాంచందర్, హరీష్, సోం ప్రేమ్‌కుమార్, మొరిగాడి బాలనర్సింహా, ఆరుమూళ్ల రాజు, కృష్ణ, కుమార్, సంతోష్ తదితరులున్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి

: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



**చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని తంగడపల్లి రోడ్డులో నాగుల కుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు నెలకొన్న సమయంలో వెంటనే తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎఈ సతీస్, నాయకులు కానుగుల వెంకటయ్య, ఎండి.కలీల్, ఆవుల ఏసు, ఎజాస్, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్య, చెవ్వగోని వెంకటేశం, డా॥కాటం రాజు, చింతకింది అనసూయ తదితరులున్నారు.

## మార్కండేయ స్వామి ఆలయంలో దుర్గాదేవి ఒడిబియ్యం అన్న ప్రసాద వితరణ

*చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారి వడిబియ్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి నవరాత్రుల చీరెల వేలం పాటలో దక్కించుకున్న మహిళలకు దక్కించుకోగా వాటిని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోశిక బావనారుషి, ప్రధాన కార్యదర్శి బత్తుల యశ్వంత్, గౌరవ అధయ క్షులు గోశిక బాలరాజు, బడుగు జయప్రకాష్, గోశిక వినయ్‌కుమార్, ధనుంజయ్య, ఉపాధ్యక్షులు గోలి శ్రీనివాస్, క్రాంతి కుమార్, ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా, ఉపాధ్యక్షులు నర్సింహా, గంజి వెంకటేశం, వనం హరిక్రిష్ణ, పూర్ణచందర్, రుద్ర యాదగిరి, నోముల శ్రీలత రఘునాథ్, పాపని రామకృష్ణ, జనార్ధన్, ధర్మకర్తలు బడుగు మాణిక ్యం, చిక్కా నర్సింహా, గోశిక అంజయ్య, గోశిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, గోశిక రవి, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, బడుగు బాలరాజు, గోశిక బాలనర్సింహా, సుదర్శన్, సావిత్రమ్మ, పిల్లలమర్రి యాదగిరి, భాస్కర్, భిక్షపతి, కరణాకర్, వెంకటేశం, బాల్యం చలపతి, వెంకటేశం, పోలోజు రాజు తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

## లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి

*కేతేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*



చీకటిగూడెం గ్రామానికి చెందిన దిడ్డి మల్లేశం తండ్రి రామలింగయ్య వయస్సు 53 సంవత్సరాలు వాచ్‌మెన్ ఉద్యోగం చేసుకునేవాడు. చీకటిగూడెం హెచ్‌పి పెట్రోల్ బంక్ పక్కన గల లారీ పార్కింగ్ యార్డ్ నందు నైట్ వాచ్‌మెన్‌గా తన విధులకు హాజరై అక్కడ రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో పార్కింగ్ యార్డ్‌లో మంచం వేసుకొని పార్కింగ్ యార్డు కాపలాగా పడుకొని ఉండగా అక్కడికి పార్కింగ్ నిమిత్తం వచ్చిన లారీ డ్రైవర్ రొంపికుంట్ల శివ, తండ్రి సోమచారి తన లారీని ఎన్‌హెచ్ 65 రోడ్డు నుండి వెనకకూ తీసుకుంటూ పార్కింగ్ యార్డులోకి అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి నిద్రిస్తున్నటువంటి మల్లేశం మీదుగా నడపడం వలన మల్లేశం అక్కడికక్కడే బలమైన గాయాలు అయ్యి చనిపోయినాడని తెలిపారు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ మార్చురికి తరలించి పోస్ట్‌మార్టం తర్వాత అతని బంధువులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ ఏ. శివతేజ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు





**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరు మృతి చెందిన సంఘటన భువనగిరి పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. భువనగిరి టౌన్ ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని న్యూ గుండ్లపల్లి గ్రామానికి చెందిన పల్లపు కిరణ్ కుమార్(25), బైకుపై వెళ్తూ రోడ్డు డివైడర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు జనగామ జిల్లాకు చెందిన దున్నపోతుల ప్రశాంత్ తీవ్ర గాయాలు కాగా కిత్స నిమిత్తం 108 అంబులెన్స్ సాయంతో భువనగిరి ఏరియా హాస్పిటల్‌కి తరలించగా తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలింనట్లు డాక్టర్‌లు తెలిపినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

# ప్రాణం తీసిన ఈత సరదా...

## సాగర్ వెనుక జలాల్లో నీటిలో మునిగి యువకుడు మృతి

*పెద్దఅడిశర్లపల్లి,(నేరడుగొమ్ము)అక్టోబర్28పభాతవార్త:*

ఈత సరదా ఓ యువకుడి నిండు ప్రాణాలను తీసింది,నేరడుగొమ్ము మండలంలోని వైజాక్ కాలనీలో సాగర్ వెనుక జాలాలలో యువకుడు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం నాడు చోటుచేకుంది,నేరడుగొమ్ము పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మహేశ ్వరం మండలంలోని పెండ్యాల గ్రామాన్నికి చెందిన కొమ్మరి పాండు 25 సం,హైద్రాబాద్‌లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నాడు, విహారయాత్ర కోసం సరదాగా తన 20 మంది తోటి స్నేహితులతో కలిసి రెండు బస్సులో వైజాక్ కాలనీలోని సాగర్ వెనుక జలాలను చూడడాన్నికి వచ్చారు, ఈ క్రమంలోనే స్నానం చేసేందుకు వెనుక జలాల్లోకి దిగగా కొమ్మరి పాండు ప్రమాదావశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు, సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలాన్నికి చేరుకొన్ని స్థానికంగా



ఉన్న మత్స్యకారుల సహాయంతో నీటిలో మునిగిన యువకున్ని మృతదేహన్ని బయటకు తీసినారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు నేరడుగొమ్ము ఎస్ఐ సతీష్ తెలిపారు.

## ధరలను నియంత్రించడంలో విఫలం

నడిగూడెం,అక్టోబర్28,(ప్రభాతవార్త :



పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండల సీపీయం కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో జరిగిన సీపీయం గ్రామశాఖ మహాసభలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని అన్నారు. వానాకాలంలో రైతు భరోసాను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ కూడా అమలు చేయలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలు ముందుకు సాగడం లేదని అన్నారు. పత్తి రైతులను ఆదు కోవా లన్నారు. నూతన గ్రామశాఖ సీపీయం కార్యదర్శిగా వీరబోయిన సైదులు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సత్యనారాయణ, సత్యం, లింగయ్య, వెంకటేశ్వర్లు, కళ్యాణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నడిగూడెం,అక్టోబర్28,(ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కేశగాని సతీష్ ఇటీవల మృతిచెందడంతో మృతుని కుటుంబసభ్యులకు బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యం లో సోమవారం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రూ.22వేలు ఆర్థిక సహాయం

నడిగూడెం,అక్టోబర్28,(ప్రభాతవార్త :




చిన్ననాటి స్నేహితుడు పాతకొట్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందడంతో మిత్రులు ముందుకు వచ్చి రూ.22వేలు మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. 1990 -1991 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు తన స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు గాను ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి పిల్లలు చదువుకునేందుకు భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు. మృతుడి భార్య సుమలతకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాతకొట్ల నాగేశ్వరరావు, గుడ్డు హుస్సేన్, వట్టికూటి వెంకటేశ్వర్లు, కాసాని ఉపేందర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## వంట గదులను నిర్మించాలి

నడిగూడెం,అక్టోబర్28,(ప్రభాతవార్త :

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక వంట గదుల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున పూర్తిగావించేందుకు చర్యలు తీసుకోవాలని ఏజెన్సీల సభ్యులు కోరుతున్నారు. పలు పాఠశాలల్లో భోజన శాలను నిర్మించగా .. మరికొన్ని పాఠశాలల్లో మధ్యలోనే పనులు వదిలేశారు. దీంతో భోజన పథక నిర్వహణ ఏజెన్సీల సభ్యులు ఇబ్బందులు గురవుతున్నారు. పాఠశాలల ఆవరణలోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేయాలంటే అసౌకర్యంగా ఉంది. భోజన శాలలను నిర్మించేందుకు సరిపడా నిధులు మంజూరు చేస్తే నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ముందుకు వస్తారు. లేనిపక్షంలో మంజూరు చేసి కూడా ప్రయోజనం ఉండదని ఏజెన్సీల సభ్యులు అంటున్నారు. భోజన తయారీకి కావాల్సిన సామాగ్రిని భద్రపరుచుకోవాలంటే ఇబ్బందిగా ఉందని ఏజెన్సీల మహిళలు అంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే అసంపూర్తిగా ఉన్న భోజన శాలల నిర్మాణ పనులు పూర్తిగావించాలని వంట గదులు లేని పాఠశాలలకు నిధులు మంజూరు చేయాలని ఎస్ఎంసీ సభ్యులు కోరుతున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

కోదాడ (ప్రభాతవార్త:



ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పట్టణ సీఐ రాము అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు మహేంద్ర యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజం ప్రశాంతంగా నిద్రిస్తుంటే పోలీసులు తెల్లవారులు మేలుకొని ఉంటారన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మత్తు పదార్థాలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, లాజర్ నాయకులు షేక్ నయీమ్, పంది తిరపయ్య, షరీఫ్, నజీర్, కర్ల సుందర్ బాబు, అలీమ్, రాహుల్, వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలి

మునగాల (ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఓటుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకునే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందన్నారు. సమిష్టి బాధ్యతతో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పప్పుల వీరబాబు, సునీత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ



వార్త

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు ప్రారంభం

మునగాల (ప్రభాతవార్త:



తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు పాత సభ్యత్వాల పునరుద్ధరణ 27వ తేదీ నుంచి ప్రారంభించినట్లు మునగాల మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాల్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాటా ్లడుతూ.. రాష్ట్ర పార్టీ కార్యాలయాల్లో నమోదు ప్రక్రియ ప్రారంభించినట్లు చెప్పారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విరివిగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సభ్యత్వ నమోదు 2024-2026 రెండు సంవత్సరాల కాల వ్యవధితో ఉంటుంది. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఆ వ్యక్తికి ఐదు లక్షల జీవిత బీమా వర్తిస్తుందన్నారు.

## క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థిక సాయం అందజేత

మునగాల (ప్రభాతవార్త:



క్యాన్సర్ పేషెంట్‌కు మదర్ తెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.6,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జానీ వీరబాబు మాట్లాడుతూ.. ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్‌లో చూపించుకోని స్రోమత లేక మదర్ తెరిసా ఫౌండేషన్ సహాయం అడగగా వెంటనే స్పందించి తమ వంతుగా సహాయం అందించినట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానంతో పాటు ఆర్థిక సహాయాలు అందజేతతో పాటు సహాయ సహకారం అందించడంలో ముందుంటున్నట్లు చెప్పారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 28:** పెండింగ్‌లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులు, పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అనుముల మండల టీఎస్ యూఎస్ అద్వర్యంలో తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.



ఈసందర్భంగా మండల ప్రదాన కార్యదర్శి గుర్రం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులు, పీఆర్సీలను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్దవూర మండల అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు రేపాల అశోక్, కరుణాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, హిమవంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే చర్యలు





## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**డిండి,అక్టోబర్ 28,ప్రభాతవార్త** రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హెచ్చరించారు. సోమవారం డిండి మండలకేంద్రంలోని మార్కెట్‌యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతోపాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు అండగా నిలిచారన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320, బి గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంట అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, నాగార్జునరెడ్డి, జాల నర్సింహారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, డిండి మత్స్య సొసైటీ ఛైర్మన్ మేకల కాశన్న, సిపిఐ నాయకులు బుచ్చిరెడ్డి, శైలేష్, మాజీ ఎంపీపీ వెంకట్ రమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రావు, రేఖ్యనాయక్, డిసిఈఓ శంకర్‌రావు, జిల్లా సహకార కేంద్ర అధికారి పాత్యానాయక్, ఎంపీడీవో వెంకన్న, మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, యువ నాయకులు సాయి, బాబురామ్ నాయక్ పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరం

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

*డిండి,అక్టోబర్ 28 ప్రభాతవార్త*

నిరుపేదల కుటుంబాలపాలిట కల్యాణలక్ష్మి పథకం వరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని లబ్ది దారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలకు సంబంధించిన 36 చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, నాగార్జునరెడ్డి, జాల నర్సింహారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, సిపిఐ నాయకులు బుచ్చిరెడ్డి, శైలేష్, మాజీ ఎంపీపీ వెంకట్ రమణ, డిండి మత్స్య సొసైటీ ఛైర్మన్ మేకల కాశన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రావు, రేఖ్యనాయక్, డిసిఈఓ శంకర్‌రావు, జిల్లా సహకార కేంద్ర అధికారి పాత్యా నాయక్, ఎంపీడీవో వెంకన్న, మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.






# జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి బదిలీ

మొదటి పేజీ తరువాయి...



జిల్లాల పునర్విభజన అనంతరం నల్లగొండ జిల్లాకు తొలి జాయింట్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. అంతకుముందు సూర్యాపేట ఆర్‌డిఓగా పనిచేస్తూ జేసీగా నల్లగొండకు వచ్చారు. 2016 అక్టోబర్ 11 నుండి 2019 ఫిబ్రవరి 28 వరకు నల్లగొండ జేసీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2 సంవత్సరాల నాలుగున్నర నెలలు జేసీగా అప్పట్లోనే జిల్లాపై తనదైన ముద్ర వేశారు. భూ రికార్డుల ప్రక్షాళనతోపాటు ధాన్యం కొనుగోళ్లలో జిల్లాను ముందుభాగంలో నిలుపడంలో కీలకంగా వ్యవహరించారు. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు భూసేకరణలోనూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి మన్ననలు పొందారు. జిల్లా నుంచే 2019 ఫిబ్రవరి 28న ములుగు జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. అటవీ ప్రాంతంతో కూడిన ములుగు జిల్లాలో ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించి ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు నడిచారు. సమ్మక్క, సారలమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని అదే ఏడాది డిసెంబర్‌లో గట్టమ్మ ఆలయం వద్ద 20 అడుగుల ఎత్తుతో ప్లాస్టిక్ కాలకేయుడి విగ్రహాన్ని రూపొందించి సంచలనం సృష్టించారు. ములుగు నుంచి 2019 డిసెంబర్ 24న నిజామాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయి కరోనా కాలంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ తనదైన ముద్ర వేశారు. మూడేండ్లకు పైగా అక్కడ పనిచేసి గత ఏడాది ఫిబ్రవరి 2న వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆయన వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదలీ అయ్యారు. ప్రస్తుతం ఆయన వికారాబాద్ జిల్లా నుంచి నల్లగొండ కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు.

# అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసుల అధికారులకు గ్రామాల అధ్యయనం బాగా ఉపయోగపడుతుంది

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అఖిలభారత సేవలు, కేంద్ర సర్వీస్‌లకు సంబంధించిన అధికారుల బృందం ఈ నెల 21 నుండి 28 వరకు నల్గొండ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి వచ్చిన విషయం తెలిసిందే. కాగా సోమవారంతో వీరి అధ్యయనం ముగియగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వారి అధ్యయన అనుభవాలను కలెక్టర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకోని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐఏఎస్, ఐపిఎస్ మరియు ఇతర కేంద్ర సర్వీసుల ఉద్యోగాలలో శిక్షణ పొందే అధికారులకు గ్రామస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధ్యయనం చేయడం వారి సర్వీస్‌లో ఉన్నంతకాలం మర్చిపోలేని అనూభూతిగా మిగులుతుందని తెలిపారు. వారి అధ్యయనంలో అనుభవాలను విన్న అనంతరం ఆయన ప్రజల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని వాటిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా దారిద్రరేఖకు దిగువనున్న వారికి బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం రూపాయికే కిలో బియ్యం ఇస్తుందని జనవరి నుండి సన్న బియ్యం రేషన్‌కార్డుదారులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. భూములకు సంబంధించి గతంలో ధరణి పోర్టల్ ఉండేదని రికార్డులు సరైనవిగా లేకపోవడం వల్ల లోప భూ ఇష్టం కారణంగా నూతన ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకరాబోతున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో దేవరకొండ, నందికొండ మున్సిపాలిటీలు నూతనంగా వెలసిన మున్సిపాలిటీలు అయినప్పటికి నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు యజమాన్య హక్కులు లేవని వాటిని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ లేదని తహసీల్దార్ ఆన్‌లైన్ ద్వారా భూముల అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఎంపిడిఓ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శి అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇతర అంశాలను చూసే వ్యక్తిగా ఉంటున్నారని వెల్లడించారు. గ్రామంలో వైద్య ఆరోగ్య విషయాలను అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు చూస్తుండగా విద్యలో భాగంగా ప్రతి గ్రామంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు ఉంటారని గ్రామపంచాయతీ నోడల్ ఏజెన్సీగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా రక్షిత మంచినీటి ప్రభుత్వం అందిస్తుందని ప్రతి



మనిషికి ప్రతిరోజు 100 లీటర్ల రక్షిత మంచినీరు అందించేలా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలు మంచి పథకాలని రైతు భరోసా కింద ఎకరాకు పదివేల రూపాయలు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని అలాగే కౌలు రైతులకు సైతం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. వీటితో పాటు గ్రామ, మండల స్థాయిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన కేంద్ర సర్వీసుల బృందం అధికారులకు వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్



డైరెక్టర్ కోటేశ్వరరావు, జడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, నల్గొండ ఇన్‌చార్జి ఆర్డిఓ శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాల అధ్యయనానికి వచ్చిన అధికారులను జిల్లా కలెక్టర్ శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

## పేద విద్యార్థినికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

...ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**చింతపల్లి,28అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఇటిక్యాల మంజులకి ముగ్గురు ఆడపిల్లలు.ఆ ముగ్గురు ఆడపిల్లలకు చదువులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ తల్లి అక్కడ ఇక్కడ పని చేస్తూ చదివించుకుంటుంది.వారిలో రెండవ అమ్మాయి మహితకి ఎంబిబిఎస్‌లో సీటు రావడంతో ఆర్థిక పరిస్థితుల కారణంగా చదించే స్థోమతలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో డాక్టర్ బాల శ్రీనివాస్, సంతోష వారి కుటుంబ సమస్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లడంతోనే ఆ అమ్మాయి చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు తీన్మార్ మల్లన్న.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద బిడ్డ చదువుకోవాలని,అలాంటివారికి ఆర్థికంగాఉన్నవారు సహాయం



అందించాలని అన్నారు.ఈడబ్ల్యూఎస్ ద్వారా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూఉన్నారని, ఎస్సీ ఎస్టీ, బిసి పిల్లలు ఇబ్బందులతో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, మంచి ర్యాంకు వచ్చినా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతన్న పేదింటి బిడ్డలను ఆదుకోవాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.




## ఉచిత మెగా వైద్య శిభిరం

*మర్రిగూడ,28 అక్టోబర్,ప్రభాతవార్త:*




మర్రిగూడ మండలంలో శివన్నగూడెంలో గల కుమార స్వామి ఫిల్లింగ్ స్టేషన్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా హైద్రాబాద్ కొత్తపేటలోని ఓజోన్ హాస్పిటల్‌వారి సహకారంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిభిరాన్ని మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి ప్రారంభించారు.ఈ వైద్య శిభిరంలో శివన్నగూడెంతో పాటు పరిసర గ్రామాల నుండి సుమారుగా 200మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్ డాక్టర్ తులసిరామ్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఈశా,ఫిజియోథెరఫీస్,డెంటల్ డాక్టర్ సంజన, పాపాచారి,తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు సీడ్స్‌వారి ఆధ్య పత్తిపంటపై క్షేత్ర ప్రదర్శన

*చండూరు రూరల్,28అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మండల కేంద్రంలోని దోనిపాముల గ్రామానికి చెందిన నీలకంఠం నరసింహా అనే ఆదర్శ రైతు సాగు చేసిన నూజివీడు సీడ్స్ వారి ఆధ్య(ఎన్‌సిఎస్-1134) అనే పత్తి వంగడం అన్ని రకాల నేలలకు అనుకూలమని, అన్ని రకాల చీడపీడలను తట్టుకునే శక్తి ఉంటుందని టిఎస్ఎల్ సైదులు అన్నారు.సోమవారం పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రకం పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందని , గులాబిరంగు పురుగు ఉధృతినుండి తప్పించుకుని మొదటి కోతలోనే 80శాతం పత్తి తీసుకునేందుకు అనుకూలంగా ఉండి అధిక దిగుబడులను ఇస్తుందన్నారు. అదేవిదంగా అధిక మొక్కల సాంద్రతకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. స్థానిక డీలర్స్ మాట్లాడుతూ ఈ పత్తి పంట ఖర్చు తక్కువ దిగుబడి అధికం అన్నారు.వివిద గ్రామాల రైతులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నూజివీడు ప్రతినిధి ఎంఓ సతీష్ కుమార్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ దేవాలయ అభివృద్ధికై ఎమ్మెల్యేకు వినతి

*డిండి,అక్టోబర్ 28 ప్రభాతవార్త*



డిండి పట్టణంలోని చెన్నకేశవ దేవాలయ అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరుతూ సోమవారం డిండి మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్న ఆధ్వర్యంలో పలువురు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు డిండిలో పలు అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగాదూప దీప నైవేద్యములు నిత్యం అందించుటకొరకు దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరగ అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. వినతిపత్రం అందజేసిన వారిలో మేకల కాశన్నతోపాటు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, పొలం లక్ష్మణ్, పోల వెంకటేష్, గుర్రం రాములు, వావిళ్ల సాలయ్య, కేశవులు, రవి, కొంపెల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## డిఎ ,పిఆర్‌సి పెండింగ్ బిల్లులను తక్షణమే పరిష్కరించాలి

...ప్రజావాణిలో ఎమ్మార్వోకు వినతి



**చింతపల్లి,28అక్టోబర్,ప్రభాతవార్త:** డిఎ ,పిఆర్‌సి పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు చింతపల్లి మండల కేంద్రంలో ప్రజావాణిలో సోమవారం ఎమ్మార్వోకు విజ్ఞాపన పత్రం ఉపాధ్యాయులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిపియుఎస్ చింతపల్లి మండల అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్, ముఖ్య నాయకులు నేలంటి వెంకన్న మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన 5 డిఏలు విడుదల,ఏరియర్స్,పెండింగ్ బిల్లులు, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని,పిఆర్‌సిని తక్షణమే అమలు పరచాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## గుత్తా వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం వెంకంబావి తండాకు చెందిన పానుగోతు గోవర్ధన్(34)గత తొమ్మిది నెలల క్రతం ప్రమాదవశాత్తు కొబ్బరిచెట్టుపై నుంచి పడి మంచానికే పరిమితం అయ్యాడు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి వెంటనే స్పందించి సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను సోమవారం గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రంలో గూదె లింగస్వామి, చిలివేరు రమేష్, బర్ల వెంకటేశం, రాములు తదితరులున్నారు.

## సంఘాన్ని శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం చేసిన చైత్ర ఫౌండేషన్

**శాలిగౌరారం 28 ప్రభాతవార్త**



శాలిగౌరారం మండలం ఇటుకలపాడు గ్రామానికి చెందిన సంఘాన్ని శ్రీనివాస్ మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంగలి జయమ్మ చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ రామకృష్ణగౌడ్ తండ్రి యంగల్ అంజయ్య గౌడ్ జ్ఞాపకార్థం తక్షణ ఖర్చుల నిమిత్తం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థికసాయం అందజేసిన రామకృష్ణగౌడ్. ఈ కార్యక్రమంలో ఎంగలి జయమ్మ, ఎంగలి రాంబాబు, కొర్రపెడత లింగయ్య యాదవ్, యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలి

......టిపియుఎస్




**మర్రిగూడ,28 అక్టోబర్,ప్రభాతవార్త:** టిపియుఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న 4 డిఏలను వెంటనే విడుదల చేయాలని,సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు టిపియుఎస్ మండల శాఖ ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో 4 డిఏలను ,పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపి యుఎస్ రాష్ట్ర బాధ్యులు పి.రవీందర్‌రావు,మండల అధ్యక్షులు ఎం.శ్రీ రమణ, ప్రధాన కార్యదర్శి బి,శ్రీశైలం,బి.శంకర్,డి.ప్రవీణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన తేజస్విని

*చింతపల్లి,28అక్టోబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తేజస్విని వాలీబాల్ యూ 14 విభాగంలో రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని, పిడి రెహానా బేగం కృషి ఉందని అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని జిల్లా పరిషత్ హెచ్ఎం నాగేశ్వర్‌రావు, పిడి రెహానాబేగం, ఉపాధ్యాయులు , గ్రామస్తులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా





**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియు తెలంగాణతోనే సాధ్యం**
**విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకోండి**
**విలేకరుల సమావేశంలో హర్షవర్ధన్ రెడ్డి**

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసి అటు పాఠశాలల అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి పూర్తి స్థాయి కృషి చేస్తానని పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు తెలంగాణ సంఘం ఒక్కటే అందరి పక్షాన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసు_ుందని అన్నారు. వరంగల్ -నల్లగొండ - ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులందరూ ఓటు వేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకుని వినియోగించు కోవాలని ఆయన కోరారు. పి ఆర్ టి యు తెలంగాణ 5 ముఖ్యమైన అజెండాలతో ఎన్నికల్లో పాల్గొంటుందని, తమ అభ్యర్థికి మద్దతునిచ్చి మెరుగైన సదుపాయాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందించేందుకు అందరూఐ సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో ఎంతో అభివృద్ధి చెందుతుందని, విద్యాశాఖకు కోఠారి కమిషన్ సూచించిన దానికంటే ఎక్కువ శాతం బడ్జెట్‌కేటాయించడం లో ఆయన యొక్క దార్శనికత తెలుస్తుందని ఆయన అన్నారు. ఎంకా కూడా సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను కేటా యించేందుకు ముఖ్యమంత్రిని అడిగి తీసుకువచ్చే ఏ అవకాశాన్ని కూడా విడిచిపెట్టబోమని అన్నారు. ఎమ్మెల్సీగా తమకు అవకాశం ఇస్తే ముందుగా ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను సాధించడానికి కృషి చేస్తామని, అదే విధంగా సిపిఎస్ రద్దుకు కూడా కృషి చేస్తామని అన్నారు. గురుకులాల్లో ఉపాధ్యాయులకు కూడా ప్రతి నెల 1న జీతాలు రావడంతో పాటు అన్ని గురుకులాలకు కామన్ సర్వీసు రూల్స్ ఏర్పాటు చేసి ఒకే డైరెక్టరేట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తామని, సిఆర్‌పి, ఎస్‌ఓలకు పనికి తగిన జీతం, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా పే స్కేల్, సర్వీస్ రూల్స్ వర్తించేలా చూస్తామని అన్నారు. అదే విధంగా అన్ని విద్యాసంస్థల్లో విధులు నిర్వహించే వారికి ఓటు హక్కు కల్పించబడి నందున కులం, సంఘం, డబ్బులను ఎర చూపే వారి మాటలు వినకుండా వచ్చే ఆరు సంవత్సరాలలో ఉపాధ్యా యుల సమస్యలను పరిష్క రిస్తానని హామీ ఇస్తున్న తమకి మద్దతునివ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి బాలాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, ఐక్యగురకులాల కన్వీనర్ గాదె లింగస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిమల్ల మణిరాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కలింగాచారి, ఉపాధ్య క్షుడు శశిధర్ రెడ్డి, జూనియర్ కాలేజీల ప్రతినిది మల్లెపాక వెంకన్న, రాష్ట్ర బాధ్యులు ఓం ప్రకాశ్, సంఘం సభ్యులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిజెఆర్ ఫౌండేషన్ చైర్మెన్




**నకిరేకల్ 28 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఎమ్మెల్యే వేముల వీరేశం, బోళ్ల వెంకటరెడ్డి, బిజెఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారావు జ్ఞాపకార్థం హాస్పటల్లో అల్పాహారం అందజేత

నకిరేకల్ 28 ప్రభాతవార్త



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన కీ.శే. నరసింహారావు మాజీ సర్పంచ్ జడ్పిటిసి సింగిల్ విండో చైర్మెన్ జ్ఞాపకార్థం సూర్య కమ్యూనికేషన్ యజమాన్యం కూతురు అల్లుడు రమాదేవి రామ్మోహన్‌రావు మనవళ్లు మనవరాండ్లు సూర్యచంద్రరావు, అనూష అభినవరావు పోనుగోటి సౌశీల్య వంశీకృష్ణ వేద సోమవారం 18వ వారం ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో డా. మోహార్‌రెడ్డి, డా. వీరబ్రహ్మం, డా. సూర్యకుమార్, చాటర్ ప్రెసిడెంట్ పాపిరెడ్డి, యాదగిరిరెడ్డి, నారాయణరెడ్డి, విశ్వ సత్యనారాయణ, ప్రబాకర్‌రావు, వెంకటేశ్వరరావు, నారాయణ, నవ్య క్లబ్ రమాదేవి, పద్మజ, రఘునమ్మ, లయన్ క్లబ్‌లు హాజరయ్యారు. లయన్ చాటర్ సభ్యురాలు స్వప్నారెడ్డి, రమేష్, నారాయణరెడ్డి, సంతోష్‌కుమార్, సతీష్, అశోక్, గవర్నమెంట్ డాక్టర్స్ స్టాఫ్ పాల్గొన్నారు.

# సిపీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు సీపీఐ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని, పత్తి పంటకు తగిన మద్దతు ధర కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రైతులు నిల్వ చేసిన పత్తిని ఆయన ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు మల్లు లక్ష్మితో కలిసి ఆదివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక, దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పత్తి పంట ఈ ఏడాది బాగున్నా కూడా తేమ శాతం ఎక్కువగా ఉందని, నల్లని మచ్చలు ఉన్నాయనే సాకులు చెప్పడం వల్ల దళారీలను ప్రోత్సహించినట్లుగా ఉందని విమర్శించారు. సీపీఐ కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం క్వింటాలుకు రూ. 7521 కాకుండారూ. 10 వేలు మద్దతు ధర ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో పత్తి పరిశ్రమల యాజమాన్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, సకాలంలో సీపీఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తలేరని రైతులు వాపోతున్నారని, కలెక్టర్ స్పందించి రైతులకు సహకరించాలని కోరారు.



పత్తిపంట పండిస్తున్న కౌలు రైతులకు పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మాజీ జడ్పిటీసీ సభ్యుడు పామనగుళ్ళ అచ్చాలు, రైతు సంఘం రాష్ట్రకమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా నాయకులు అరూరి శ్రీను, మండల అధ్యక్షులు లడే రాములు, వివిధ ప్రజా సంఘాలనాయకులు కత్తుల లింగస్వామి, బెలిజ మల్లయ్య, కురుపటి లింగయ్య, బెల్లకొండ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.


# రాజకీయాలను నియంత్రించే శక్తి కమ్యూనిస్టులకే ఉంది

సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

**చిట్యాల రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** అవకాశవాద, అరాచక రాజకీయాలను నియంత్రించే శక్తి కమ్యూనిస్టులకే ఉన్నదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి, వనిపాకల గ్రామాలలో సోమవారం నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖల సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్ట సభలలో కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు తక్కువగా ఉన్నందున ప్రజల తరుపున మాట్లాడే ప్రతినిధులు తక్కువగా ఉన్నందున ప్రజల తరుపున మాట్లాడే గొంతు వినిపించక పోవడం వల్ల పేద, మధ్యతరగతి, రైతు, మహిళా, కార్మిక వర్గాల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు రాచకొండ శ్యాం సుందర్, గుడిసె లక్ష్మినారాయణ, మేడి పాపయ్య, గునగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను, కొంపెల్లి రమేష్, సిరిపంగి యాదయ్య, నర్రా భిక్షం రెడ్డి, మిర్యాల నరేందర్, యాదయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన జటంగి వెంకట నర్సింహ



**కేతేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ఇంద్ర పార్క్‌లో జరిగినటువంటి సదరు సమ్మేళనంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు సమ్మేళనంలో పాల్గొన్నారు. సదరు సమ్మేళనం ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహించడం జరుగుతుందని తెలపడంతో ఎంతో హర్షించదగ్గ విషయమని జటంగి వెంకట నర్సింహ్మ అన్నారు. యాదవ జాతిని మేల్కొల్పే విధంగా ముఖ్యమంత్రి ప్రసంగం రాష్ట్ర యాదవ జాతికి ఎంతో సంతోషం కలిగిందని అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జటంగి వెంకటనర్సయ్య యాదవ్, మాజీ గొర్ల పెంపకం దార్ల సహకార యూనియన్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**ప్రజావాణికి 74 దరఖాస్తులు...**

**ధాన్యము కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలి**

**బిసి కుల గణన పకడ్బందిగా నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రభాతవార్త, సూర్యాపేట :

ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యంని తరలించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బిసి కుల గణనని జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని తహసీల్దార్‌లకి, ఎంపీడీఓలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. జిల్లా నుండి అధికారులు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రానికి శిక్షణ కొరకు వెళ్లినారని వారికి శిక్షణ పూర్తి అయి వచ్చేలోపు మండలాల నుండి కుల గణనకి అవసరమయ్యే ఎన్యూమరేటర్ల జాబితాను సిద్ధం చేసి పంపిచాలని వారికి జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. 150 గృహాలకు ఒక బృందం సర్వే చేయాలని ఎఒక ఇంటిని వదిలిపెట్టకుండా వివరాలు సేకరించాలని తెలిపారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 32 దరఖాసఉ్తులు, డిడబ్ల్యూఓ 13, డి ఆర్.డి.ఓ 8, డిపిఓ4, ఇతర శాఖలకు సంబంధించి 17, మొత్తం 74 దరఖాస్తులు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ అప్పారావు, డిఏఓ శ్రీధర్‌రెడ్డి, డిడిబ్ల్యూఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, లత, బిసి వెల్ఫేర్ అధికారి అనసూర్య, డిసిఓ పద్మజ, డిపిఓ నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూరిండెంట్స్ పద్మరావు, శ్రీలత వివిధ శాఖల అధికారులు, ఆర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-రైతులు వరి ధాన్యం దళారులకు తక్కువ ధరలకు అమ్మి మోసపోవద్దు**

**-ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**

మోటకొండూర్ ప్రభాతవార్త:

రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దళారులకు తక్కువ ధరలకు అమ్మి మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, డిఆర్‌డిఎపిడి నాగిరెడ్డిలు అన్నారు. వారు సోమవారం మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి, దిలావర్ పూర్, ఇక్కుర్తి, చామాపూర్, కదిరేని గూడెం గ్రామాలలో ఐకేపీ సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులందరికి గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో దొడ్డు రకం ఏ గ్రేడ్ ధాన్యంకు రూ.2320, సాధారణ రకం(కామన్) గ్రేడ్ కు రూ.2300, సన్నరకం ధాన్యంకు అదనంగా రూ.500 బోనస్‌గా మద్దతుగా ధరను ప్రకటించారని తెలిపారు. రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలని, రైతులు తమ పంటను ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలని బయటి దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. మోటకొండూర్ మండలంలో సన్నవడ్లను అమ్ముటకు ప్రత్యేకంగా దిలావర్పూర్, చామపూర్ గ్రామాలలో ప్రత్యేకంగా సెంటర్లను ఏర్పాటు చేసినట్లు, జిల్లాలో ఐకేపీ కేంద్రాలలో వరిధాన్యం కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ పాండురంగం, ఆత్మకూరు పీఎసిఎస్ వైస్ చైర్మన్ గంధమళ్ళ జహంగీర్, తహసిల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, ఎపీఎం జి.సత్యనారాయణ, ఎంపీఓ చంద్రశేఖర్, ఆర్ఐ వెంకటరామారావు, సీసీలు మల్లేశం, సంతోష, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎ.కవిత, సెక్రెటరీ మాధవి, పంచాయతీ సెక్రటరీలు, విఓఎలు, విఓలు, సెల్ప్ హెల్ప్ గ్రూప్ మెంబర్స్, రైతులు పాల్గొన్నారు.



# నేషనల్ అవార్డు అందుకున్న మైలారం జంగయ్య

ప్రభాతవార్త బొమ్మలరామారం:

గత 2 దశాబ్ధాలు కాలంలో జర్నలిస్టుగా, ప్రజా ఉద్యమకారుడిగా ప్రజలతో మమేకమై ప్రజల కోసమే తన జీవితాన్ని పనంగా పెట్టి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అనేక త్యాగాలు చేసిన మండలంలోని రంగాపురం గ్రామ వాసి మైలారం జంగయ్యకు నేషనల్ అవార్డు వరించింది. సోమవారం సుందరన్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌లో ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ, మల్లిక్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రధాకృష్ణ చేతుల మీదుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మైలారం జంగయ్య మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై నేను పడిన శ్రమనే ఈ అవార్డు రూపంలో గౌరవం దక్కిందని, ఈ అవార్డు ద్వారా నా బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఇంకా ప్రజల నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని, సబ్బండ వర్గాల సంపూర్ణ సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. అవార్డు ప్రధానం చేసిన సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంఓల బీఎస్‌ఏ తెలంగాణ, ఎపీ అధ్యక్షులు ఎం.ఎ.గౌతమ్, నీలిపాల ఫణికుమార్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్డీ వెంకాయమ్మ, మామిడాల సంతోష్ రెడ్డి, చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, హెచ్.విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## కెటిఆర్‌పై సిఎం రేవంత్ కుట్రలు ఆపాలి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలను ఆదుకోవాలని కొట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను నేరుగా ఎదుర్కోలేక రాజకీయంగా కుట్రలు పన్నడం మానుకోవాలని మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని అమరవరంలో ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కెటిఆర్ బావమరిది పాకాల రాజేంద్ర ప్రసాద్ నూతన గృహ ప్రవేశం కార్య క్రమంలో భాగంగా విందులు ఏర్పాటు చేసి కార్యక్రమం నిర్వహిస్తే డ్రగ్స్, రేవ్ పార్టీ జరిగిందని చిత్రీకరించి పేర్కొనడం సత్యదూరమన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులెవరు ఈ కార్యక్రమానికి హాజరు కాకపోయినా వచ్చిపోయినట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులను అడు పెట్టుకొని కొత్త గృహాల్లో జరిగే దావత్‌ను అనుమతి లేదంటూ కేసులు నమోదు చేసేలా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రవర్తించడం రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చినట్లవుతుందని అన్నారు. ప్రభుత్వం, రేవ ంత్‌రెడ్డి తమ వైఖరిని ఇప్పటికైనా మార్చుకొని ప్రజలకిచ్చిన హామీలను ముందుగా అమలు చేసి ఆ తర్వాత ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయాలని హితవు పలికారు.



## ఈనెల 30న నల్గొండలో సదర్ ఉత్సవం

నల్గొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త :

సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 30 బుధవారం సాయంత్రం 5.00 గంటలకు ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే యాదవుల సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని నల్గొండ జిల్లా సదర్ ఉత్సవ కమిటి అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా యాదవ సంఘ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీపావళి సందర్భంగా ప్రతి సంవత్సరం యాదవులు సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని, పాడిపంటలు చక్కగా ఉండాలని గోవులను పూజించి, దున్నపోతులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి విన్యాసాలు నిర్వహిస్తామని, పోతురాజుల విన్యాసాలు కూడా ఆకర్షణీయంగా ఉంటాయని అన్నారు. హైదరాబాద్‌కే పరిమితమైన సదర్ పండుగను కొన్నేళ్లుగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖులు హాజరు అవుతున్న ఈ ఉత్సవానికి జిల్లా నలుమూలల నుండి యాదవులు, ఉద్యోగ, యువజన, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు పిల్లి రామరాజు యాదవ్, ఎల్వీ యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, గంగుల చందువంశీ యాదవ్, తరాల పరమేశ్ యాదవ్, గుండెబోయిన జానయ్య యాదవ్, గంగుల చందువంశీ యాదవ్, గుండెబోయిన జానయ్య యాదవ్, గంగుల చందువంశీ యాదవ్, బెల్లి నాగరాజు యాదవ్, చల్లా కోటేష్ యాదవ్, కంబాలపల్లి సత్యనారాయణ యాదవ్, సుంకరబోయిన శివకుమార్ యాదవ్, మర్రి మల్లేష్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, అల్లి చంద్రయ్య యాదవ్, బక్కతట్ల వెంకన్న యాదవ్, గుండెబోయిన పవన్ యాదవ్, మెరుగు శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు వ్యాసరచనలలో పాల్గొనాలి

**-వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్ బహుమతుల ప్రధానోత్సవం**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా మహా యజ్ఞం, సేవ పక్షం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్‌ల బహుమతుల ప్రధానోత్సవం సోమవారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో సేవ మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి, సేవ మహాయజ్ఞం కో కన్వీనర్ బట్టు క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 74వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా తెలంగాణ బీజేపీ రాష్ట్రంలో సేవా పఖ్వాడాని సేవా పక్షం రోజులు కార్యక్రమంలో భాగంగా గత నెలలో నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో, పోటీ పరీక్షలకు కూడా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మంగ నరసింహారావు, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, భీముడి తిరుమలరెడ్డి, మోత్కూర్ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్, కోళ్ల రాజేష్, ప్రశాంతి, స్కూల్ ప్రిన్సిపల్, వివిధ పాఠశాలల యాజమాన్యంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి (ప్రభాతవార్త):*

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 35 అర్జీలను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖ 26, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, జిల్లా సంక్షేమ శాఖ 3, విద్యాశాఖ, జిల్లా పంచాయతీ, 3 వైద్యశాఖకు ఒక్కొక్కటి చొప్పున ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంఒలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కుట్ర పూరిత రాజకీయాలకు తెరలేపుతున్న కాంగ్రెస్

### -మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

*భువనగిరి (ప్రభాతవార్త):*

డైవర్షన్ రాజకీయాల కోసం కాంగ్రెస్, బిజేపీ కుమ్మక్కై మచ్చలేని మాజీ మంత్రి కేటీఆర్‌పై కుట్రపూరిత రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని నిలదీస్తే జీర్ణించుకోలేక రాష్ట్ర ముఖ్యమంత్రి కుట్రపూరితమైన రాజకీయాలకు తెర లేపుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్య పెట్టి కాలం వెళ్లదిస్తున్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకుల మీద నిందలు వేసి ప్రజా పాలన



పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ రాజ్యం నడుపుతున్నారని ఆయన ఆరోపించారు. ఎవరికి రాజకీయాలు శాశ్వతం కాదని, కాలాం చాలా చాలా విలువైనదన్న విషాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా, ఆసరా పెన్షన్లు, మహాలక్ష్మి వంటి పథకాలను అమలు చేయకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించినందుకే కేటీఆర్ కుటుంబాన్ని అబుసుపాలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు కుమ్మక్కై కుట్రపూరితమైన డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు.

## బాల సదనం సంఘటన దాచిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

ఈనెల 14న భువనగిరి బాలసదనంలో జరిగిన సంఘటనను వారంరోజుల పాటు దాచి పెట్టి పరోక్షంగా సహకరించిన ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు బాలల హక్కుల కార్యకర్త కొడారి వెంకటేష్, హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్తియాక్, సామాజిక ఉద్యమ నాయకులు పాక జహంగీర్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలసదనంలో జరిగిన సంఘటన డిసిపిఒ, సిడబ్ల్యూసి చైర్మన్, బాలసదనం సూపరింటెండెంట్‌లకు అదే రోజు విషయం తెలిసిన, అట్టి విషయాన్ని బయటకు పోకుండా ఉద్దేశ్యపూర్వకంగానే వారం రోజుల పాటు దాచినందుకు వారిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బాలికకు జరిగిన అన్యాయాన్ని బయటకు రాకుండా, మెడికల్ సాక్ష్యాధారాలు లేకుండా అధికారులు ప్రయత్నం చేసారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సంబంధిత అధికారులను విధుల నుండి తొలగించాలని కలెక్టర్‌ను వినతిపత్రంలో కోరారు.



# పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### -ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

ప్రభుత్వ తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయంఒలో 40 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు చెల్లిస్తున్న వెయ్యి రూపాయలకు బదులుగా కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనం వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో కలిసి నిరసన తెలియజేసి అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు చేసిన పనిని వారసత్వంగా వారూ వారి పిల్లలు గత నలభై సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం లేదని, కేవలం 1000 నుండి రూ.1500 మాత్రమే ఇస్తూ అదికూడా ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు వారి సర్వీస్‌ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ, జిల్లా కోశాధికారి తేజ, నాయకులు లక్ష్మి, చంద్రకళ, వసంత, మల్లేష్, బలామణి తదితరులు పాల్గొన్నారు.



## నూతన అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా జి.వీరారెడ్డి నియామకం

### -భువనగిరి ఆర్డీఓగా ఎం.కృష్ణారెడ్డి

*భువనగిరి (ప్రభాతవార్త):*

సోమవారం జరిగిన డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా భువనగిరి అదనపు కలెక్టర్‌గా జి.వీరారెడ్డిని నియమించారు. ఇప్పటివరకు ఇక్కడ జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన బెన్ షాలోమ్‌ను నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు. భువనగిరి ఆర్డీవో విధుల నిర్వహిస్తున్న అమరేందర్‌ను నల్గొండ జిల్లా డిఆర్‌డిఒగా బదిలీ చేశారు. భువనగిరి ఆర్డీవోగా ఎం.కృష్ణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా రాష్ట్రం వ్యాప్తంగా 70 మంది రెవెన్యూ అధికారులు, 24 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 46 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఈ బదిలీల ప్రక్రియ జరిగింది.

## మెడికల్ కాలేజీని ప్రారంభించాలని కలెక్టర్‌కు వినతి

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*

భువనగిరి జిల్లాకి మంజూరు అయిన మెడికల్ కాలేజీని వెంటనే ప్రారంభించాలని సోమవారం కలెక్టర్‌కి మల్లాపురం గ్రామ యువకులు వినతి పత్రం అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతం ప్రభుత్వంలో మంజూరు చేసినటువంటి మెడికల్ కాలేజీకి మల్లాపురం గ్రామం రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం.64లో గతంలో ల్యాండ్ పరిశీలించి, రూ.183కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు వెంటనే మెడికల్ కాలేజీకి పక్క భవనానికి శంకుస్థాపన చేసి, పక్క భవనం త్వరగా పూర్తి చేసి పూర్తిస్థాయిలో తరగతులు ప్రారంభించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు ఒగ్గు మల్లేష్, కర్రే చంద్ర శేఖర్, మోటే శేఖర్, గవ్వల రాజశేఖర్, గోపి, వంశీ, దుద్దురు శ్రీశైలం, ఒరుగంటి శ్రీధర్, బర్ల పరుశురాములు, విజయ్, కర్రే లింగం, కర్రే చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువకట్టుపై భారీగా ఏర్పడ్డ గుంతలు

### -రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న రైతులు

### -ప్రమాదాలు బారిన పడుతున్న వరికోత మిషన్ వాహనాలు, ధాన్యం తరలిస్తున్న ట్రాక్టర్లు

*మునగాల (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై భారీ స్థాయిలో ఏర్పడిన గుంతల మూలంగా ప్రతినిత్యం కాల్వకట్టపై ప్రయాణించే రైతులు ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి దాపరించింది. గత వర్షాకాలం సీజన్‌లో నెల రోజులపాటు భారీగా కురిసిన వర్షాలకు కాల్వకట్ట మొత్తం గుంతల మయంగా తయారై ఆ గుంతల్లో నీళ్లు నిలిచి స్థానిక రైతులు గ్రామాల ప్రజలు క్లావకట్టపై గ్రామాలకు వెళ్లేందుకు రైతులు పొలాల వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గాకావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్నా స్థానిక నాగార్జునసాగర్ ఎడమ కాలువ అధికార యంత్రాంగం ఏమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి స్థానిక రైతులు తీవ్రంగా ఖండిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం సమయంలో ఏర్పడ్డ గుంతలపై నేటి వరకు కనీసం మట్టి తోలించి గుంతల్ని పూడ్చే చర్యలు చేపట్టడంలో ఎన్ఎస్పీ అధికారులు తీవ్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తద్వారా నేడు పంట పొలాలు కోతకు వచ్చి తమ పొలాలను కోయించుకునేందుకు వరి కోత మిషన్ వాహనాలు రావాలన్నా కోసిన వరి ధాన్యం ట్రాక్టర్లలో ఇంటికి తరలించాలన్న తీవ్ర వ్యాయ ప్రయాసలకు గురికావాల్సిన పరిస్థితి దాపురిస్తుందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ కాలువ కట్టలపై ఒకటి రెండు చోట్ల వరి ధాన్యం తరలిస్తున్న ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు ప్రమాదాలకు గురైన సంఘటనలు సైతం ఉన్నాయని స్థానిక రైతులు తెలుపుతున్నారు. ప్రతినిత్యం ఈ కాలవ కట్టపై ప్రయాణించే రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు అరిచేతుల పెట్టుకొని తమ పంట పొలాలను కాపాడుకునేందుకు రాత్రనకా పగలనకా గుంతల మయమైన కాల్వకట్టపై ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సత్వరమే పరిష్కరించాలని పలు రైతులు ఉప్పుల జానకిరెడ్డి, వి.కోటిరెడ్డి, సిరికొండ చందు, సిరికొండ నవీన్, రాకేష్, మండవ చంద్రయ్య కోరారు.



# అల్వాలపాడ్‌లో క్రీడా మైదానం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

**-విచారణ జరిపి న్యాయం చేస్తానంటూ సబ్ కలెక్టర్ హామీ**

*మిర్యాలగూడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

క్రీడా మైదానానికి కేటాయించిన భూమిలో 15గుంటల భూమిని కబ్జా చేసిన రైతుపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం త్రిపురారం మండలం అల్వాలపాడ్ గ్రామస్తులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే: 271లో గ్రామస్తులందరూ కలిసి అప్పటి సర్పంచ్ చెవుల రామయ్య అధ్వర్యంలో క్రీడామైదానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూమి ప్రక్కనే ఉన్న భూమిలో గుడిపాటి నారాయణమ్మ అనే మహిళ పేరిట పట్టా భూమిఉండగా ఈ మధ్యకాలంలో సదరు రైతు మైదానం భూమిలో 15గుంటల భూమి కూడా కబ్జా చేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు. పాత రెవెన్యూరికార్డుల్లో నారాయణమ్మ పేరిట ఎకరం 10గుంటల భూమి ఉన్నట్లు ఉండగా, 2013-14 పహణిలో మాత్రం ఎకరం 30 గుంటలుగానమోదు చేశారన్నారు. అధికారులను మచ్చిక చేసుకొని రికార్డుల్లో భూమి లెక్కలు తారుమారు చేశారని గ్రామస్తులు ముకుమ్మడిగా ఆరోపిస్తున్నారు. ప్రస్తుత రికార్డుల ప్రకారం మైదానానికి కేటాయించిన భూమిలో కూడా 15గుంటలు తనదే అంటూ కబ్జా చేశారని గ్రామస్తులు తెలిపారు. కబ్జా చేసిన భూమిలో దుక్కిదున్ని నాట్లు వేసేందుకు ప్రయత్నించగా గ్రామస్తులంతా



అడ్డుకున్నామని, ఈ సంఘటనలో సర్పంచ్ రామయ్యపై కూడానారాయణమ్మ కేసు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఈ విషయపై గతంలో త్రిపురారం తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగాసర్వేకు వచ్చిన అధికారులను కూడా నారాయణమ్మ బంధువులు అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపిమైదానం భూమిని కబ్జా నుండి కాపాడాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. పూర్తిస్థాయి విచారణ జరిపిస్తానని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెవుల రామయ్య, గుడిపాటి మట్టయ్య, చిన్న మట్టయ్య, రావుల కోటయ్య, చంద్రయ్య, పెద్ద వెంకన్న,రమావత్ సైదా, ఇస్లావత్ హతీరాం, రావుల సైదమ్మ, బొలిగొర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వాసికి కళారత్న జాతీయ అవార్డు

**-ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించడమే మా లక్ష్యం**

**-అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ**

*మిర్యాలగూడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

సాహిత్య, కళారంగాలలో ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని బహుజనసాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అన్నారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుంటూరు గేయవర్షిణి ఈనెల 27నహైదరాబాద్‌లో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ కాన్ఫరెన్స్ సమావేశంలో అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణచేతుల మీదుగా నిర్వహించిన కళారత్న అవార్డ్ 2024లో సూక్ష్మ చేతిరాత కళాకారిణి కళారత్న జాతీయ అవార్డును ఆమె అందుకున్నారు. సోమవారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్‌టి,బిసి మైనార్టీల సాహిత్యాన్ని ప్రోత్సహించి వారిని ముందుకు తీసుకుపోవడంతో అకాడమీ ఎంతో కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల నుండి 300మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ




అకాడమీ బహుమతులప్రధానోత్సవంలో మాట్లాడిన పలువురు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేసి వారిని ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం. గౌతం, సినీ గేయ రచయిత మౌనశ్రీమల్లిక్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.డి.వెంకమ్మ, ఆంధ్రప్రదేశ్‌కార్యదర్శి ఎన్.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి గర్జనను విజయవంతం చేయాలి

**-బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్‌గౌడ్**

*మిర్యాలగూడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త*




నవంబర్ 3న మిర్యాలగూడలో జరగనున్న బిసి గర్జనను విజయవంతం చేయాలనిబిసి విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ బిసి భవన్‌లో అయన విలేర్లతో మాట్లాడుతూ జనాభా ధామాషా ప్రకారం అన్ని రంగాల్లోబిసి వాటా బిసిలకు దక్కాలని, బిసిలకు రాజ్యాధికారం దక్కాలని, చట్ట చభల్లో బిసిలయు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రభుత్వాలు ఎన్ని మారిన బిసిలకు సరైన న్యాయం జరగట్లేదని, బిసిలను అన్ని పార్టీలు ఓట్లేసే వారిగానేచూస్తున్నాయన్నారు. ఈ సమావేశానికి బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, మేకపోతుల నరేందర్‌గౌడ్, తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోభీమరాజు బాబి, రాజు, కృష్ణ, శరత్, లక్ష్మణ్‌లున్నారు.

# వార్త కథనానికి స్పందన

*నూతనకల్,28అక్టోబర్,ప్రభాతవార్త:*

"యదేచ్ఛగా ఇసుక రవాణా "అనే శీర్షికతో సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం ఎస్ఐ మహేంద్రనాథ్ మండల పరిధిలోని బికుమళ్ల గ్రామంలో గల పాలేరు వాగు వద్ద గల రోడ్డుకు అడ్డంగా జెసిబి సహాయంతో గోతులు తవ్వించి ఇసుక రవాణా చేయకుండా ,వాహనాలు వెళ్లకుండా చేశారు. మండల పరిధిలోని మిగతా గ్రామాలలోని పాలేరు వాగు వద్ద రోడ్లకు కూడా గాతులు తీయిస్తామని తెలిపారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణ చేసినట్లయితే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరొకసారి హెచ్చరించారు.

# రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా భూలోకరావు

*మిర్యాలగూడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ కబడ్డీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మిర్యాలగూడకు చెందిన భూమినేని భూలోకరావు ఎ న్నిక య్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ కబడ్డీ అకాడమిలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో భూలోకరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తన నియామానికి సహకరించిన ఒలింపిక్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, కబడ్డీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

# జాతీయస్థాయిలో రాణించాలి

*మిర్యాలగూడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారులు రాణించాలని ఎస్జీఎఫ్ కార్యదర్శి దగ్గుపాటి విమల, ఎంఇఒ లావూరి బాలు అన్నారు. సోమవారం ఉమ్మడి జిల్లాస్థాయి అండర్-14,17 బ్యాడ్మింటన్ బాలబాలికల సెలెక్షన్స్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, పిఇటి ఇందిర, వెంకటరత్నం, నారాయణ,కవిత, సావిత్రి, కోచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కార్తీక్ ఎంపిక

*రాజాపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :*



నల్లగొండలో సోమవారం జరిగిన 14 సంవత్సరాల లోపు బాలుర వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరుపున రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎం.కార్తీక్ ఎంపి కయ్యాడు. కార్తీక్‌కు మండల విద్యాధి కారి చందా రమేష్ అభినందనలు తెలిపారు. వచ్చే వారం జరుగు 68వ రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి జిల్లా తరుపున కార్తీక్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. మండలం నుండి అండర్ 17 వాలీబాల్ పోటీలకు జిల్లా తరుపున బాలురలో ఇప్ప లోకేష్ (బొందుగుల పాఠశాల), బాలికల విభాగంలో రెడ్డబోయిన సాహితి (పాముకుంట పాఠశాల ) విద్యార్థులతో పాటు అండర్ 14లో కార్తీక్ ఎంపికయ్యాడు. ఎంఈఓ చందా రమేష్, పిఈటీలు ప్రభ, శోభారాణి, ఆశాబేగంలు, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీలు అభినందనలు తెలిపారు.

# ఆలేరు పిఏసిఎస్ చైర్మన్‌కు ఘన సన్మానం

*రాజాపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :*



రాజాపేట మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్ మార్కెట్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పిఏసిఎస్ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. మార్కెట్ చైర్మన్, డైరెక్టర్స్ బాలరాజు గౌడ్, విట్టల్ నాయక్‌లను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు మహేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ఇంజం నరేష్, సిద్ధులు, బాల నరసయ్య, భిక్షపతి గౌడ్, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, కేదారి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు మృతి

*రాజాపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు జంపాల పాడు మృతి చెందగా ఆయన మృతదేహానికి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పూలమాల వేసి నివాళులర్పించారు. పాండు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి సిపిఐ పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, రఘునాథపురం సిపిఐ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి రవ్వ నర్సింలు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కమిటీలు ఎన్నుకోవాలి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్

*రాజాపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :*



గ్రామ సభల ద్వారానే ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేయాలని బీఆర్ ఎస్ రాజాపేట మండల పార్టీ అధ్య క్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సవ మావేశంలో ఆయన మాట్లాడుతూ ఇం దిరమ్మ ఇండ్లు నిజమైన నిరుపేదలకు దక్కాలంటే గ్రామసభల ద్వారానే కమిటీల ఎన్నిక ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలన్నారు.

# ఫ్యాక్టరి నిర్మించవద్దని ధర్నా



రామన్నపేట, అక్టోబరు28 ప్రభాతవార్త

రామన్నపేట శివారులో అదాని అంబుజ సిమెంట్ ఫాక్టరి నిర్మించొద్దని బిసి విద్యార్థి సంఘం ఆద్వర్యంలో రామన్నపేట సుభాష్ సెంటర్‌లో సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల మోతిరాందేవ్ ,ధర్మసమాజ్ పార్టి జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్,బిజేవైఎం నాయకులు అక్కెనపల్లి సైదులు,బిసి యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్,మాదం లింగస్వామి,డిఎస్పీ మండల అద్యక్షులు అశోక్,నకిరెకంటి నరేందర్ ,బర్ల దిలీప్,మేడి మల్లేష్‌లు మాట్లాడుతూ రామన్నపేటలో సిమెంటుకు సంబందించిన ఎలాంటి ముడి సరుకు దొరకదు అయినా ఇక్కడ పరిశ్రమ నిర్మించాల్సినటువంటి అవసరం ఏముంది రామన్నపేటతో పాటు చుట్టూ మండలాలు గ్రామాల ప్రజలతో చెలగాటమాడుతుంది ఈ ప్రభుత్వం ,అదాని100కోట్లు స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్‌కు ఇవ్వగానే ఫ్యాక్టరీకి సానుకూలంగా మారింది ఈ ప్రభుత్వం, 3 పంటలు పండే ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ఒక కుట్రలో భాగమే ఈ సిమెంట్ ఫాక్టరీ అని,ప్రజలను అనారోగ్యానికి గురి చేయాలని అదాని కంపెని ఫ్యాక్టరీలను తీసుకొస్తుందని ,కమీషన్లకు కక్కుర్తిపడి ప్రజల అస్తాత్వాన్ని తాకట్టుపెట్టింది అదానికి ఈ ప్రభుత్వం అని,కలెక్టర్ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో 100 శాతం మంది అదాని అంబుజా సిమెంట్ ఫాక్టరీని వ్యతిరేకించినా ప్రభుత్వానికి బుద్ధి రాలేదని,ప్రజా వ్యవస్థలు లేని కాడ పంటలు పండని కాడ ఇలాంటి పరిశ్రమలు నిర్మించాలని అలాంటి పర్యావరణ నిభందనలను తుంగలోతొక్కి సిమెంటు పరిశ్రమ నిర్మంచాలని చూస్తున్నారని అన్నారు.రామన్నపేటలో అదాని అంబుజ సిమెంటు ఫ్యాక్టరీని రద్దు చేసి ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని అన్నారు లేకపోతే ఎమ్మెల్యే ఎంపి మంత్రుల ఇళ్ళు ముట్టడించి ధర్నాలు ,రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల మోతిరాందేవ్ ,ధర్మసమాజ్ పార్టి జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్,బిజేవైఎం నాయకులు అక్కెనపల్లి సైదులు,బిసి యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్,మాదం లింగస్వామి,డిఎస్పీ మండల అద్యక్షులు అశోక్,నకిరెకంటి నరేందర్ ,బర్ల దిలీప్,మేడి మల్లేష్‌లు,మహేష్, మంజుల ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## గోవులతో కూడిన వాహనం పట్టివేత

## 30 కోడె దూడలు, 16 ఆవు దూడలు స్వాధీనం

తుంగతుర్తి 28 ప్రభాతవార్త



ఏలాంటి అనుమతులు లేకుండా డిసిఎం వాహనంలో అక్రమ రవాణా అవుతున్న గోవులను పట్టుకోని కేసు నమోదు చేసి గోషాలకు పంపినట్లు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్నారం దగ్గర 365 జాతీయ రహదారిపై రోజువారి కార్యక్రమంలో బాగంగా వేకువజామున పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పద వాహనం కనిపించింది. దీంతో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 30 కోడె దూడలు, 16 ఆవు దూడలు ఉండడంతో వాటిని స్వాధీనం చేపుకోని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై డ్రైవర్‌ను విచారించగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాకు చెందిన వడిత కుమార్ అతను కృష్ణా జిల్లా హనుమాన్ నగర్ సంతలో పశువులను కొని ఏలాంటి అనుమతులు లేకుండా హైదరాబాద్ నగరానికి తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు యజమానితో పాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ గోవులను గోశాలకు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేసినట్లయితే ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# రైతు భరోసా ఇవ్వాలి రుణమాఫీ చేయాలి

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

ప్రభాతవార్త, సూర్యాపేట :




తెలంగాణ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వెంకటయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా చేసిన వాగ్దానాలు ప్రకారం రెండు లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేయలేదు. కావున తక్షణమే మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద వానకాలం 7500, ఏసంగి 7,500 ఇస్తామని చెప్పినారు. కానీ ఇప్పటివరకు వానాకాలం పెట్టుబడి సాయం ఇంతవరకు ఇవ్వలేదు. ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం ఇంతవరకు ఇవ్వలేదు. ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం వేస్తుందని ఆశతో రైతులందరూ వడ్డీకి తెచ్చి వ్యవసాయం చేశారు. నేటికీ పంట పెట్టుబడి సాయం అందలేదు. సరికదా ఇప్పుడు ఏసంగి పంటలు సాగు చేసే సమయం వచ్చింది కనుక వానాకాలం యాసంగి రెండు పంటలకు కలిపి 15 వేల రూపాయలు తక్షణమే రైతు భరోసా వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ రద్దు చేసి, భూమి హక్కుల చట్టాన్ని త్వరితగతిన తీసుకొచ్చి, భూమి పట్టా పాస్ బుక్కులు రాని రైతులకు, పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి ఉపశమనం కలిగించాలని, ఆ రకంగా రైతులకు భూమిపై హక్కులను కలిగించాలని ఆయన అన్నారు. సన్న రకాల వడ్లకు మాత్రమే క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదని, సన్న రకం వాటితో పాటు దొడ్డు రకం వడ్లకు కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పాలకులు రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటినీ సకాలంలో అమలు చేయడానికి హానికరమైన చర్యలు చేపట్టాలని, లేఁని యెడల రైతాంగం ప్రభుత్వం పై ఒత్తిడి చేయాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి బొల్లు ప్రసాద్, ఎల్లంల యాదగిరి, దంతాల రాంబాబు, రామిశెట్టి కోటయ్య, ముక్క వీరబాబు, ముడెం ధనరాజు రెడ్డి, యన్. నాగబద్రం, యానాల వెంకటరెడ్డి, దంతాల పద్మ రేఖ, నాగయ్య, శేషయ్య, లింగయ్య, మనోజ్, అంజయ్య, వెంకన్న, రమేష్, ఏసు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.



జిల్లా గ్రంధాలయాల విస్తరణకు తన వంతు కృషి చేస్తానని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. ఇటీవల చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రంధాలయాలకు అవసరమైన అన్నీ వసతులు సమకూర్చి గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

ప్రభాతవార్త, సూర్యాపేట :

## కుల గణన పారదర్శక నిర్వాహణకు సమన్వయంతో పని చేయాలి

త్రిపురారం28అక్టోబర్,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి కుల గణన నిర్వహణలో అందరూ సమన్వయంగా పని చేయాలని ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు.సోమవారం స్థానికంగా నిరవ్వహించిన మండల స్థాయి అధికారుల ,పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నవంబర్ 4నుండి 19 వరకు బిసి కుల గణన వివరాల సేకరణలో భాగంగా నియమిత గణాంకకులు నిర్దేశించిన ప్రతి ఇంటిని సందర్శించి నిర్ణీత నమోనాలో వివరాలను సేకరించాలన్నారు.మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో రివిజన్ రిజస్టర్ మ్యాపింగ్ ప్రకారం ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎనిమినేటర్ చొప్పున మండలంలో 105మంది ఎన్యూమరేటర్లతో పాటు 11మంది సూపర్వైజర్‌లను నియమించనున్నట్లు ఆమె తెలిపారు.ప్రతి 10మంది ఎన్యూమరేటర్‌లకు ఒక సూపర్వైజర్ చొప్పున నియమిస్తూ వారి శిక్షణ కొరకు మండలంలోని ఐదుగురిని జిల్లా కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు.

## పేద కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారంకు చెందిన షేక్ సైదాబి ఇటీవల అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేసుకొని ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయం తెలుసుకొని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ తరపున నాయకులు రూ.10 వేలు ఆర్థిక సహాయం ఆమెకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో పేద కుటుంబాలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పల్లె నాగిరెడ్డి, అన్నెం శిరీష కొండారెడ్డి, నాయకులు రెక్కల శంభిరెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డి, నాగిరెడ్డి జోజిరెడ్డి, సాముల బ్రహ్మారెడ్డి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, సారెడ్డి మోహన్‌రెడ్డి, షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన అబ్బాస్ అలీ

నూతనకల్,28అక్టోబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అయ్యప్పస్వాములకు మండల పరిషత్ మాజి కోఆప్షన్ సభ్యులు అబ్బాస్ అలీ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం స్వాముల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుదాకర్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,కిరణ్, సాయి,మహేందర్‌రెడ్డి, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు వినతిపత్రం



**రాజాపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వెంటనే పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల విడుదల, బకాయిపడ్డ డిఏలు వెంటనే చెల్లించాలని, ఇతర ఉపాధ్యయ సమస్యల పరిష్కారానికి జరుపుతున్న దశాల వారి ఉద్యమంలో భాగంగా సోమవారం రాజాపేట మండల తహశాల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యల పరిస్కారం కొరకు నవంబర్ 5న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తపస్ ప్రధాన కార్యదర్శి సత్యానంద్, భాద్యులు భరత్‌కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం మండలంలోని సురేంద్రపురి వాసవి సత్రంలో నిర్వహించారు. అధ్యక్షులుగా మల్లగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బెజగం సంతోష్ కుమార్, కోశాధికారిగా నోముల నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గౌరిశెట్టి అశోక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అమరవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల శారద, కాచం సుష్మ, ఆగిరి వెంకటేష్, మార్త వెంకటేశం, ఐతరాములు పాల్గొనగా వారిని శాలువాలతో సన్మానించారు. జిల్లాలోని మండలాల నుంచి ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా యువజన సంఘం



అధ్యక్షులుగా పోకల రాము, మహిళా విభాగం అధ్యక్షురాలుగా చీకటిమల్లల వీణ, సేవాదళ్ అధ్యక్షులుగా పాలకుర్తి వేణుమాధవ్, జిల్లా రాజకీయ కమిటీ అధ్యక్షులుగా తడక వెంకటేష్, ఆధ్యాత్మిక కమిటీ అధ్యక్షులుగా బిజ్జాల ఈశ్వర్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు.

# సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలి

## -శ్రీకృష్ణ యాదవ్ సంగం కమిటీ

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం కోరారు. పట్టణంలోని స్థానిక గెస్ట్ హౌస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ గార్డెన్‌లో అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సదర్ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. యాదవుల సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 9న భువనగిరిలో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్, మాజీ



ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, నరాల వెంకటస్వామి యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, టౌన్ అధ్యక్షుడు మద్రి పాండు యాదవ్, ర్యకల రమేష్ యాదవ్, శ్రీరాం శరత్ యాదవ్, రాజు యాదవ్, గుండెబోయిన నరసింహ యాదవ్, నక్క ఆంజనేయులు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు కమలమ్మకు నివాళులు

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీలో అధ్యక్షులు గట్టు రాజు మాతృమూర్తి మాజీ గ్రంధాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి అత్త, గట్టు కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని మాజీ డిసిసిబి చైర్మన్ టెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దాసి సంతోష్, చింతకింది మురళి, దయ్యాల సంపత్, ఎండీ.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలి

## -దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



భువనగిరి పరిధిలోని హుస్నాబాద్‌లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సంఘం అధ్యక్షులు నోముల పరమేశ్వర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంబించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. జిల్లా సహకార సంఘం అధికారి శ్రీదర్, జిల్లా సహకార ఆడిట్ అధికారి ప్రవీణ్, సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# మర్కక్ ఆశ్రమం ఆశ్రమం ఆధ్వర్యంలో భజన

**రాజాపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**



బాబానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగా శ్రమము సంకల్పించిన శత కోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ సమక్షంలో భజన జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్, సత్యనారాయణ, శ్రీను, శేఖర్, భిక్షపతి, అరుణ, అమృత, శ్రీవాణి, మణెమ్మ, భద్రయ్య, కౌశిక్, భూమిక లత, సోమరాజు పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. ప్రసాదదాత చల్లూరు గ్రామానికి చెందిన శేఖర్ భవాని, నమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వరరెడ్డి కుమార్తె సుప్రజారెడ్డి జన్మదిన సందర్భంగా కొత్తజాల తాజా మాజీ సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్‌సింగ్ మోతిబాయ్, రాజాపేటకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి దంపతులు , కుటుంబ సభ్యులు అందజేశారు. వారికి ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో నగర సంకీర్తన

**రాజాపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

రాజాపేట మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, నగర సంకీర్తన కార్యక్రమాల్లో భకుత్లఉ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. మర్కుకు శ్రీ బావానంద స్వామి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీదరశర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది.కార్యక్రమంలో శేఖర్, శ్రీనువాసులు, భిక్షపతి, ఉప్పల రమేష్, సాహిత్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కమనీయంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పుష్పార్చన చేశారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, వేద పండితులు ఇరువంటి శ్రీపాదశర్మ, సంతోష్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సా ంప్రదాయ సిద్ధంగా భక్తి శ్రద్ధలతో కమనీయంగా కళా ్యణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు, భక్తులు అత్యధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అనంతరం మహా అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం భక్తి పాటలతో పవళింపు సేవ నిర్వహించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాస్, పాల్వాయి రమేష్‌లు పర్యవేక్షించగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, మారె ్కట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, సోమప్పు ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, కట్ట గణేష్‌రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, పొనుగోడు జంగారావు, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానంపై అలుపెరగని పోరాటం

## - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానంపై అలుపెరగని పోరాటం చేస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆయన సోమవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలోపాల్గొని మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొని ఉన్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీపర్లు, నైట్ వాచ్‌మెన్‌లు, స్కావెంజర్ల సమస్యలపై ఇప్పటికే ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చానని పాఠశాలలో అమలు జరుగుతుందని, త్వరలో కళాశాలలో కూడా ఈ సమస్య తీరనున్నదని పేర్కొన్నారు. నూతన విద్యా విధానంపై ఎలాంటి స్పష్టత లేదని అమలు అయినప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు, అధ్యాపకుల మనుగడకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానన్నారు. మిగిలి ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి.వెంకటరమణ, జిజెఎల్ఏ జిల్లా జనరల్ సెక్రటరీ మద్దిమడుగు సైదులు, అధ్యాపకులు ప్రణతి, నరసింహారావు, వి.శ్రీనివాసులు, వెంకన్న, నరేందర్, సునీత, నరసింహచారి, అంజయ్య, గణేష్, ప్రసాద్, వీరునాయక్, లై బ్రేరియన్ జానకిరామ్‌రెడ్డి, ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరబాబు, టిఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, ఎన్.వెంకటేశ్వర్లు, నరసింహారావు, వెంకటేశ్వరరావు, రషీద్‌ఖాన్, సిహెచ్.వెంకటేశ్వరరావు, జానయ్య, భీకోజి., రామ్మూర్తి, శౌరి, యాదగిరి, మాధవి, అన్నపూర్ణ, హసరన్ మేడం, శీనయ్య, అక్కయ్యబాబు తదితరులుపాల్గొన్నారు.

# బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ధూళిపాల



నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త

బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్లకు చెందిన ధూళిపాల ధనుంజయనాయుడు ఎన్నికయ్యారు. ఆయన 1980 సంవత్సరం జనవరి 11న సిపిఐ అనుబంధ విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్‌లో 25పైసలు సభ్యత్వం చెల్లించి సంఘంలో చేరారు. పార్టీ అనుబంధ సంఘం ప్రజా నాట్యమండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమారు 16 సంవత్సరాలపాటు పని చేయడమే కాకుండా ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌కు ప్రజా నాట్యమండలి రాష్ట్ర కా ర్యదర్శిగా 7సార్లు పనిచేశారు. మిర్యాలగూడ ప్రాంతంలో సిపిఐ పార్టీ విస్తరణ కోసం అనేక సంవత్సరాలు పనిచేసి తర్వాత నేరేడుచర్లలో సిపిఐ పార్టీ నిర్మాణం కొరకు ఈ ప్రాంతానికి వచ్చి నేరేడుచర్ల పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో సిపిఐ నిర్మాణం కోసం విశేష కృషి చేశారు. సిపిఐ అనుబంధ ప్రజా సంఘాలైన ఏఐటియుసి, బిసి హక్కుల సాధన సమితి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో జిల్లా స్థాయి బాధ్యులుగా కొనసాగుతున్నారు . ఈ సందర్భంగా ధనుం జయ నాయుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని, జాతీయ సమితి సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డికి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర నిర్మాణ బాధ్యులు నక్క బాల మల్లేష్ యాదవ్‌కు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , చిలుకూరు జడ్పీటిసి మాజీ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహాలక్ష్మి వంటగ్యాస్ పథకం అర్హులందరికీ అందించాలి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాలో కలెక్టర్, ఇతర అధికారులు అర్హులైన పేదలందరికీ మహాలక్ష్మి (వంటగ్యాస్ సబ్సిడి) పథకం అందేలా చూడాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులుఎస్‌కె.మన్సూర్ అలీ అన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడి పథకం అందని లబ్ధిదారుల వివరాలు మున్సిపల్ కమీషనర్‌కు సోమవారం కార్యాలయంలో అందజేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ ఆరు హామీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం (వంటగ్యాస్ సబ్సిడి) అర్హులందరికీ అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద, నిరక్షరాస్య, పేదలు సాంకేతిక సమస్యల వల్ల ఈ పథకానికి అర్హులైనా సబ్సిడి వారికి అందడం లేదన్నారు. సమస్యను జిల్లా కలెక్టర్‌కు చరవాణి సమాచారం ద్వారా అం దజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటగ్యాస్ పేద వినియోగదారులు కొత్తపల్లి సీతమ్మ, ఎన్.కొండలు, లక్ష్మి, రాములమ్మ, సిహెచ్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్ నగర్ వార్త

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు అక్టోబర్ 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం ఏకాదశి సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రు ద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, సహస్రనామ అర్చనలు, పారాయణవ ులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఓరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీలసభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు అక్టోబర్ 28 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో, శ్రీవిజయ గణపతి దేవాలయంలో సోమవారం ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అర్చనలు, అభిషేకములు, పారాయణములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు,విశేష అర్చనలు, నగర సంకీర్తనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శన ం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణవ ాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు ముందంజ

నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఉపాధా ్యయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు ముందంజలో ఉంటుందని పిఆర్‌టియు మండల అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవా రం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్య క్రమంలో పాల్గొని మాట్లాడుతూ పిఆర్‌టియు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిఆర్‌టియు మాజీ మండల అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.గోపయ్య, సైదులు,ఎ.వెంకటేశ్వర్లు, లింగయ్య, రాఘవరెడ్డి, శ్యాం బాబు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. అడ్డగూడూరు ప్రాథమిక వ్యవసాయ సొసైటీ ఆధ్వర్యంలో కంచనపెల్లి, వెల్దేవి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘ సభ్యులతో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2320, బి గ్రేడు ధాన్యం అయితే రూ.2300 చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, డైరెక్టర్లు వెల్లంల వీరస్వామి, సంగు సురేందర్ రెడ్డి, పోగుల నర్సి రెడ్డి, ఏవో పాండు, సీఈవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



లింగయ్య యాదవ్, బోడ యాదగిరి, బాలెంల సైదులు, మిట్టగడుపుల మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వం నమోదు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అన్నారు. సోమవారం మోత్కూర్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఆకర్షితులై బీజేపీ పార్టీలో భారీగా సభ్యత్వం నమోదు జరుగుతుందని, ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యకర్త సైనికులు వలె పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, అసెంబ్లీ కో కన్వీనర్



కూరాకుల వెంకన్న, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు ముత్తినేని తిరుమలేష్, పల్లపు సాయి, ఎడ్ల రాము, సజ్జన మనోహర్, అన్నపు సత్యనారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో గుర్తు తెలియని దుండగులు మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పాపమ్మ బండ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం చేతి విరిగి ఉండడంతో విషయం బయటపడింది. జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన కృషి యూత్ డిమాండ్ చేశారు.

## గిరిజన భవన్‌కు భూమి కేటాయించాలి

**తుంగతుర్తి 28 ప్రభాతవార్త**

టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తుంగతుర్తి మండల కేంద్రంలో గిరిజన భవన్ మంజూరైందని దానికి సంబంధించిన భూమి కేటాయించాలని కోరుతూ సోమవారం గిరిజన నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ భవనం మంజూరైందని తెలిపారు. దాని నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయినప్పటికి గిరిజన భవన్‌కు ప్రభుత్వం స్థల సేకరణ జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గిరిజన భవన్‌కు స్థల సేకరణ చేసి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ యాకుబ్ నాయక్, మాన్సింగ్ నాయక్, భిక్షం నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**తుంగతుర్తి 28 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను అమలు చేయలేక ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపిప తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హైడ్రా పేరుతో అల్లకల్లోలం మరో రోజు త్వరలో బాంబులు పేలుతాయని అంటూ ప్రతిపక్ష నాయకులపై బెదిరింపులు మూసి ప్రక్షాళన పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయిందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం 2500 అమలు చేయకపోవడం గ్యాస్ సబ్సిడి అమలు కాకపోవడం వలన మహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ప్రతిపక్ష నాయకులపై బురద జల్లుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, నాగమల్లు, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్‌గా ఇంజనీర్లుగా బాధ్యతలు స్వీకరణ

**నాగారం 28 ప్రభాతవార్త**

నాగారం మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయంలో సోమవారం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా కుమారస్వామి, మహేష్‌లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబురావు సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. వీరు ఇటీవలే ఉద్యోగం పొంది నూతనంగా నాగారంలో బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుగా డిఈ తెలిపారు.








## కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి రైతులు గిట్టుబాటు ధర పొందాలి

**-పిఏసిఎస్ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి**

**రాజాపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



ఆరుగాల శ్రమించి పండించిన పంటను రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని, ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి కోరారు. సోమవారం రాజాపేట మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ ్రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రేణిగుంట పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు సిల్వేరు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, పిఏసిఎస్ సెక్రటరీ సిల్వేరు శేఖర్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూడిగ పెంటయ్య గౌడ్, నమిల కేదారి, రేగు సిద్ధులు, కరాటే బాల నరసయ్య, రేణిగుంట గ్రామశాఖ అధ్యక్షులు బొద్దుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పుల్లెల భాస్కర్ కుటుంబానికి ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం బీఆర్ఎస్ నాయకులు బద్దు నాయక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాంబాబు, కాంతు, బాలరాజ్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి సిమెంటు బెంచీల బహుకరణ

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

హాబ్సిగూడలోని డాక్టర్ పద్మజ సంతాన సాఫ్యల కేంద్రం వారి ఆర్థిక సహకారంతో యాదాద్రి జిల్లా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు సేద తీర్చుకొనటానికి ఆరు సిమెంటు బెంచీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా సభ్యులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కరిపే నర్సింగ్ రావు, సత్యనారాయణ రెడ్డి, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ నరసయ్య, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు,



పద్మనాభాచార్య లు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 18వ వార్డు యాదవ బజార్‌కు చెందిన జి.నిఖితకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.53,500లను సోమవారం కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు, వార్డు ఇంఛార్జ్ జక్కుల మల్లయ్యలు లబ్ధిదారురాలుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పేద కుటుంబాలకు సిఎం సహాయనిధి నుండి ఆర్థికంగా చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోడి ఉపేందర్‌యాదవ్, రాష్ట్ర నాయకులు ఎండి.అజీజ్‌పాష, సమ్మెట సుబ్బరాజు, జక్కుల నవీన్, జక్కుల జయరాం తదితరులు పాల్గొన్నారు.

## భార్యని కాపురానికి పంపడం లేదని అత్తపై అల్లుడు దాడి

నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త

నేరేడుచర్లలో సోమవారం భార్య ని కాపురానికి పంపడం లేదని అత్తపై అల్లుడు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచిన సంఘటన జరిగింది. ఎస్ఐ రవీందర్ వివరాల ప్రకారం త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన లావుడి నాగేశ్వ రరావుకు పాలకీడు మండలం చెరువు తండా గ్రామానికి చెందిన బానోతు సునీతకు సుమారు 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు కుమారులు. సంవత్సరం నుండి భార్య సునీతను అత్త నీల (45) కాపురానికి పంపకపోవడంతో ఇరువర్గాల మధ్య పలుమార్లు ఒప్పందాలు కుదిరినా భార్య కాపురానికి రాకపోవడంతో ఆగ్రహించిన నాగేశ్వరరావు నేడు నేరేడుచర్లకు వచ్చిన అత్త నీలను జాన్‌పహాడ్ రోడ్డులో ఇనుపరాడ్‌తో తీవ్రంగా గాయపరచగా 108 వాహనంలో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. గాయపడిన నీలా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

మేళ్లచెరువు అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి, రోడ్డు ప్రమాదాలు, పలు విషయాల గురించి కళా బృందం ద్వారా కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల నుంచి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా దూరంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, బ్యాంకు ఖాతాలు, ఏటిఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలవకుండా చూసుకోవాలని, వాట్సప్ మెసేజ్‌లు వచ్చే బ్లూ కలర్ లింక్‌ను వాడవద్దని, సైబర్ మోసాలు జరిగితే 1930 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయాలని, వాహనములు అతి వేగంగా నడపవద్దని, వేధిపులకు గురి చేస్తే 100కు వెంటనే సమాచారం ఇవ్వాలని, వ్యక్తి గత వివరాలు సోషల్ మీడియాలో పెట్టవద్దని, డ్రగ్స్, గంజాయి. మత్తు పదార్థాల సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీస్‌లకు తెలియజేయాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమాలలో గోపయ్య, ఎల్లయ్య, గురులింగం , కృష్ణ, నాగాంజన,తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## నిందితులను త్వరలోనే పట్టుకుంటాం - సిఐ చరమందరాజు

పాలకీడు అక్టోబర్ 28 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గా పరిసర ప్రాంతంలో ఆదివారం సాయంత్రం బ్లాక్ కమిటీ ఉపాధ్యక్షుడు వెచ్చా సందీప్‌పై కత్తులతోదాడి ఘటనపై దర్యాప్తులో భాగంగా హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని ప్రశ్నించారు. వివరాలు సేకరించారు. గంజాయి మత్తులో హత్యకు ప్రయత్నించారా ..అనే విషయంపై కూడా ఆరా తీశారు. నిందితులను త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని అన్నారు.

## తల్లీ కూతురు కనిపించడం లేదంటూ ఫిర్యాదు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్ సబీనా (31)తోపాటు ఆమె కూతురైన (9) నిష కనిపించడం లేదని ఫిర్యాదు అందినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య సోమవారం తె లిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తల్లీ కూతుర్లయిన షేక్ సబీనా, నిషాలు ఆదివారం మధ్యాహ్నం 2గం. ల సమయంలో ఇంటి నుంచి బయటకు వచ్చి కనిపించకుండా పోయారని సబీనా తండ్రి షేక్ గన్‌సైదా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలి పారు. మిన్నంటాయి. పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిదులు, బంధుమిత్రులు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు.

## 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, ఆటో స్వాధీనం

నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలకేంద్రంలో పిడిఎస్ బియ్యాన్ని నూకలుగా మార్చి వి క్రయించేందుకు తరలిస్తున్న ఆటోను, 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ సోమవారం సాయంత్రం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణం రామాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా శివాజీనగర్‌కు చెందిన ఇంజమూరి సురేష్ ప్రభుత్వం పంపిణీ చేసిన పిడిఎస్ బియ్యాన్ని తన ఇంట్లో గల పిండి మిల్లు ద్వారా నూకలుగా మార్చి వాటిని అనంతరం వద్ద గల కోళ్లఫారంకు అమ్మటానికి వెళుతుండగా పట్టుబడి చేసినట్లు 16 బస్తాలలో 8 క్వింటాళ్ల నూకలుగా మార్చిన పిడిఎస్ బియ్యాన్ని, ఆటోను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నవంబర్ 4న నల్గొండకు బిసి కమిషన్ బృందం రాక

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ బిసి కమిషన్ బృందం తేది : 04-11-2204 నాడు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నారు. బిసి కమిషన్ బృందం నల్గొండ జిల్లాలోని అన్ని కులాల వారు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక విశ్లేషణ చేస్తారు. ఆరోజు నల్గొండ జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో బిసి కమిషన్ చైర్మెన్ నేతృత్వంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుంది. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజాప్రతినిధులు, ఆసక్తి కలవారు తమ అభిప్రాయాలను రాత పూర్వకంగా బిసి కమిషన్ బృందం వారికి అంద జేయవచ్చును. అభ్యర్ధనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్‌ను పూరించి 6 సెట్లను నల్గొండ కలెక్టరేట్‌లో 04-11-2024 నాడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బిసి కమిషన్‌కు అందజేయాలి. వారి వాదనలకు మద్దతుగా సాక్ష్యాలను జతపర్చాలని తెలియజేశారు.

## డ్రైనేజి సమస్యను తీర్చాలని వినతి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా గ్రామానికి సంబంధించిన మురుగు నీరు అంతా గ్రామ శివారులోని ఎస్సీ కాలనీ వరకు తీసుకువచ్చి అధికారులు నిపివేయడంతో అక్కడ ఉండే వారు అనేక సమస్యలతో బాధపడుతున్నారని స్థానిక నాయకులు మండల ఎమ్మార్వో, ఎంపిడిఓలకు వినతి పత్రం అందజేశారు స్థానిక నాయకులు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, బివిఎఫ్, సత్యశోధక్ సమాజ్, బహుజన్ సమాజ్ పార్టీల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు,గ్రామంలో ఉన్నటువంటి డ్రైనేజి సమస్యను గురించి ఇంతరవరకు ఎంత మంది దృష్టికి తీసుకువెళ్ళినా పరిష్కరించడంలేదని, , మురుగు నీరు వలన అనేక సమస్యలతో బాధపడుతున్న ప్రజల దృష్టిలో ఉంచుకుని కొద్దుకు ఇరువైపులా ఎస్సీ కానీ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.దిలీప్, ఎండిబిఎఫ్ ఎం.శంకర్, సత్యశోధన్ సమాజ్ డింశంకర్, ఎంఆర్‌పిఎస్ టి.స్వామి, బిఎస్‌పి మేడి అనిల్ అదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంటిలో చోరీ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త** వ్యవసాయం పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్ళిన రైతు ఇంటిలో చోరి గ్రామంలో కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాధవ ఎడవెల్లి గ్రామానికి చెందిన కొప్పు జానయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వ్యవసాయ బావివద్దకు వెళ్లారు.మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇటంఅ బయట తాళం పగలగొట్టి ఉండడం గమనించి ఇంటిని పరిశీలించగా వస్తువులన్నీ చిందర వందరగా పడడం గమనించారు.బీరువాలోని నాలుగు తులాల బంగారం చోరీ అయినట్టుగా తెలుసుకుని పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించి ఆధారాలను సేకరించారు, సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్‌తో పాటు క్లూస్ టీం క్రైమ్ సీన్‌ను పరిశీలించారు.బాధిత కుటుంబ సభ్యులు కొప్పు జానయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## అండర్- 17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అబ్జర్వర్‌గా సీతారాంరెడ్డి

**మఠంపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త** మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మన్నెం సీతారాంరెడ్డి ఈనెల 28, 29, 30 తేదీల్లో పెద్దపల్లి జిల్లా గోదావరి ఖనిలో నిర్వహిస్తు న్న రాష్ట్ర స్థాయి అండర్- 17 బాల, బాలికల వాలీబాల్ టోర్నమెంట్‌కు రాష్ట్ర పరిశీలకుడిగా నియమాకం కావడం పట్ల మండ లంలోని పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన మన్నెం సీతారాంరెడ్డి వాలీబాల్ క్రీడాకారునిగా, వ్యాయామ ఉపాధ్యాయునిగా ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు వాలీబాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారు రాణించేలా కృషి చేశారని వారు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసిన మన్నెం సీతారాంరెడ్డి ప్రస్తుతం చిలుకూరు మండలం పాలె అన్నారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు.

# లక్ష్యాలను నూటికి నూరు శాతం పూర్తి చేయాలి

## ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

<u>నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త</u>

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తూ జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులుగా మండలాల్లో ధాన్యం కొనుగోలు, పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉంచవద్దని తెలిపారు. ఆయా శాఖలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేయాలని ఒకవేళ ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. మహిళా శక్తి, ఉపాధిహామీ, ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వంటి వాటి పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫైళ్లు అప్పుడే పరిష్కరించాలని ఏ దశలోను జాప్యం చేయవద్దని ఫైళ్ల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని చెప్పారు. దరఖాస్తుల పరిష్కారాన్ని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఎస్సీ, బిసి, మైనార్టీ సంచార జాతుల సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణలో భాగంగా నవంబర్ 4న బిసి కమిషన్ జిల్లాకు రానున్నదని బిసి కమిషన్ బృందం ఆరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సంబంధించి అలాగే అదే రోజు సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి వివిధ సామాజిక వర్గాల వారు ప్రజాప్రతినిధులతో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. తిరుమలగిరి సాగర్‌లో చేపట్టిన భూ సమస్యల పరిష్కార ప్రత్యేక ప్రాజెక్టు కింద ఇదివరకే నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సర్వే, రికార్డుల పనులు పూర్తి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజావాణిలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా సోమవారం మొత్తం (53) ఫిర్యాదులు రాగా అందులో రెవెన్యూకు సంబంధించి (26) ఇతర శాఖలకు సంబంధించి (27) ఉన్నాయి.



## గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

<u>నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త</u>

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకోని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విబేధాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకపరమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## కళాశాలలో మౌళిక వసతుల ఏర్పాటుకు చర్యలుః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

<u>హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 28ః</u>

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌళిక వసతులు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సోమవారం కళాశాలను పరిశీలించి అధికారులకుసమస్యలను దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేశారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే జైవీర్‌కు మౌళిక వసతులు కల్పించాలని వినతి సమర్పించగా సోమవారం కళాశాలను సందర్శించారు. విద్యార్థులకు కావాల్సిన 150 డ్యూయల్ డెస్క్ బెంచీలను సుమారు 6 లక్షల రూపాయలతో తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి ఫర్నిచర్ షాప్‌కు అర్డర్ చేశారు. అదే విధంగా కళాశాల ప్రహారీ గోడ కోసం 4,50,000 నిధులు కావాలని కలెక్టర్‌కు ఫోన్ చేయగా మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. వీటితో పాఉ అర్‌వో ప్లాంట్‌కు కావాల్సిన త్రిఫేస్ విద్యుత్ సౌకర్యానికి కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అదికారులను అదేశించారు. కళాశాలలోని అన్ని గదులను తిరిగి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లి అక్కడ మొక్కను నాటారు. అదే విధంగా కస్తూర్బా పాఠశాల సిబ్బంది వారికి ఉన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వారి వెంట మార్కెటన చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, కలసాని చంద్రశేఖర్, పిల్లి అంజనేయులు, వెంపటి శ్రీనివాస్, మజార్ మొయినుద్దీన్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శిల్ప, హైమావతి, అదిరెడ్డి, బాబుద్దీన్, వెంకన్న, పాండునాయక్, చల్లా మట్టారెడ్డి, అలుగుల రమణారెడ్డి, నామిని సుధాకర్, రమణయ్య, మాజీ సర్పంచ్ శ్రవణ్, సైదులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవిన్యూ అధికారులు

<u>మిర్యాలగూడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త</u>

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలకేంద్రంలో సోమవారం హైడ్రా తరహా కూల్చివేతలను రెవిన్యూ అధికారులు చేపట్టారు.తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు నడుమతెల్లవారు జామున జేసిబిలతో కూల్చివేశారు. రెవిన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సర్వే ెం:825లో అత్యంత విలువైన సుమారు 30గుంటల ప్రభుత్వ భూమి ఉండగా, అ భూమిపై కన్నేసిన కొందరు తప్పుడు పత్రాలతో భూమి తమదేఅంటూ అక్రమించేందుకు ప్రయత్నించగా, అప్పటి రెవిన్యూ అధికారులు అడ్డుకున్నారు. దశాబ్ధం



కాలం తర్వాత బిఆర్ఎస్‌కు చెందిన బడా నాయకులఅం డదండలతో, అప్పటి కొందరు అధికారులను మచ్చిక చేసుకొని బ. ా వ ు ల న ు ఁ క వి ం చ ు కొ ని యధేచ్ఛగా నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమతంతుపై పెద్ద ఎ త ు ్త న ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో పూర్తి విచారణ జరిపి అది ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. కొద్ది రోజుల క్రితంబోర్డు సైతం ఏర్పాటు చేశారు. అయినప్పటికీ నిర్మాణాలు తొలగించకపోవడంతో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అదేశాల మేరకుతహశీల్థార్ జవహర్‌లాల్ అక్రమ నిర్మాణాలను యంత్రాలతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటన జరగకుండా మిర్యాలగూడరూరల్ సిఐ వీరబాబు అధ్వర్యంలో భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహశీల్థార్ జవహర్‌లాల్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమణకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దామరచర్లమండలకేంద్రంలో ప్రభుత్వ భూముల్లో జరిగిన కబ్జాలపై పూర్తిస్థాయి విచారణ జరుపుతామని, త్వరలోనే మరికొన్ని ర్మాణాలను కూల్చివేయనున్నట్లుతెలిపారు. ప్రభుత్వ భూ అక్రమణలపై సమాచారం ఉంటే నేరుగా సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీతహశీల్థార్ సైదులు, అర్ఐ దొంగరి సతీష్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు స్మరించుకోవాలి

### యువత వ్యసనాలకు అలవాటు పడవద్దు

### సూర్యాటలో 2కె రన్ ఎస్పీసన్ ప్రీత్ సింగ్

<u>ప్రభాతవార్త, సూర్యాపేట :</u>

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 2 కిలోమీటర్ల పరుగు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హాజరై అధనపు ఎస్పి నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డిలతో కలిసి పరుగును ప్రారంభించి యువతతో కలిసి 2 కిలోమీటర్ల పరుగును పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం 2 కిలోమీటర్ల పరుగు నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. పరుగులో పాల్గొన్న మెడికల్ కళాశాల విద్యార్థులను, యువతను, పౌరులను ఉద్దేశించి డ్రగ్స్, గంజాయి సమాజంలో చాలా ప్రమాదకరమైనవి అని వీటికి దూరంగా ఉండాలని, వీటిని నిరోధించడంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. చదువుల విషయంలో వత్తిడికి గురైనవారు డ్రగ్స్ తీసుకుంటే ఉత్సాహం వస్తుంది అనేది అపోహ అని దీనికి అలవాటు పడితే క్రమేణా యువత ఆరోగ్యం, భవిష్యత్తు అందకారం అవుతుంది అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఎఆర్ అధనపు ఎస్పి



జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డియస్‌పి రవి, ఎఆర్ డియస్‌పి నరసింహచారి, సిఐలు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, ఆర్ఐ నారాయణ రాజు, యస్ఐ లు, ఆర్‌యస్ఐలు, ఘనత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.